సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
బుధవారం • 6 ఫిబ్రవరి 2019 । సంపుటి : 21 సంచిక : 193 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



నగరంలో అనధికారికంగా పశువుల తరలింపు జరిగిపోతుంది. మంగళవారం ఎండాడ నుంచి విశాఖకు ఈ విధంగా వ్యాన్‌లో తరలిస్తున్న పవువులను గుర్తించిన పోలీసులు వెంకోజీపాలెం దగ్గర పట్టుకున్నారు. ద్వారకానగర్ తీసుకెళు్తన్నామని చెబుతున్నా కబేళాకు తరలించడానికేనని పోలీసులు అనుమానిస్తునారు (న్యూస్‌లీడర్, విశాఖపట్నం)



డామిట్ కులం అడ్డం తిరిగింది

గురి చూసి బాణమేసిన వైసీపీ • పథకాల మైలేజ్‌కి బ్రేక్

(ప్రత్యేక ప్రతినిధి)

ఎన్నికల వేడి రాజుకుంది. ప్రత్యర్థుల విమర్శలు పదునెక్కుతున్నాయి. మరో రెండు నెలల్లో సార్వత్రిక సమరం ఉన్న వేళ గురి చూసి మరీ వైసీపీ విసిరిన బాణం అధికార పార్టీకి బాగానే గుచ్చుకుందా... కులం చిచ్చు రాజేసి వదిలిన శతఘ్ని అంటుకుని మంటలు పెడుతుందా...ఇదే ఇపుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చగా ఉంది. పాదయాత్ర అనంతరం పార్టీ కార్యక్రమాలతో బిజీగా ఉన్న జగన్ చాలా రోజుల తరువాత ఢిల్లీ వేదికగా మీడియా ముందుకు వచ్చారు. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వంపైన, నకిలీ ఓట్ల పైన కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు. పనిలో పనిగా చంద్రబాబును తూటాలాంటి ఆరోపణ ఒకటి చేశారు. మిగిలినవి పక్కన పెడితే అది మాత్రం బాబు సర్కార్‌ను ఇపుడు ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దాంతో ఏం సమాధానం చెప్పాలో తెలియక ఇరకాటంలో పడుతోంది. ఏపీలో కుల ప్రాతిపదికన పోలీసుల నియామకాలు జరుగుతున్నాయంటూ జగన్ సంధించిన బాణం నిజంగా గునపంలా గుచ్చేదే. చంద్రబాబు తన సామాజిక వర్గానికి చెందిన పోలీసు అధికారులకు ఒకే దెబ్బకు ప్రమోషన్లు ఇచ్చేశారని, ఎన్నికలలో లాభపడడానికే ఇదంతా చేస్తున్నారని జగన్ చేసిన ఈ ఘాటైన ఆరోపణకు ఇపుడు టీడీపీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. ఏపీలో మొత్తం 37 సీఐలకు పదోన్నతులు ఇస్తే అందులో 35 మంది వరకూ బాబు సామాజికవర్గానికి చెందిన వారే ఉన్నారంటూ ఆధారసహితంగా ఎన్నికల కమిషన్‌కు పిర్యాదు చేసినట్లుగా జగన్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. నిజంగా ఇదే జరిగితే మాత్రం బాబు సర్కార్‌పైన ఈసీ చర్యలు పక్కన పెడితే జనంలోనూ వ్యతిరేకత వ్యక్తం కావడం ఖాయం. చంద్రబాబు సర్కార్ మీద ఇప్పటికే సాదర జనంలో ఓ రకమైన అభిప్రాయం ఉంది. కేవలం ఒక కులానికి పెద్ద పీట వేస్తున్నారన్నది సగటు ప్రజానీకం నుంచి వినిపిస్తున్నమాట. ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న రోజులలో ఆయన తీరు వేరేగా

మిగతా 2లో


10లోగా బదిలీల ప్రక్రియ పూర్తి చెయ్యండి

సార్వత్రిక ఎన్నికల కంటే ముందే రాష్ట్రంలో ఫిబ్రవరి మార్చి నెలల్లో శాసన మండలి సభ్యుల ఎన్నిక ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ఈసరికే ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 10లోగా వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. జీఎంఎస్ నెంబర్ 136లో ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ దృష్టిలో పెట్టుకుని ఈ ఉత్తర్వులు జారీచేస్తున్నామని, త్వరలో విడుదలవుతున్న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియకు ఎటువంటి అవరోధాలు లేకుండా ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ కూడా అమలులో వున్న కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల

మిగతా 2లో

యనమల అకౌంట్స్

బాబుదీ రైతు బాటే..!!



బడ్జెట్ - 2019

నిరుద్యోగ భృతి డబుల్ • దూసుకొచ్చిన ఎన్నికల బడ్జెట్

బడ్జెట్ అంచనా	రూ.2,26,117.53కోట్లు
రెవెన్యూ వ్యయం	రూ.1,80,369.33 కోట్లు
మూలధన వ్యయం	రూ.29,596.33 కోట్లు
రెవెన్యూ మిగులు	రూ.2099.47 కోట్లు
ఆర్థిక లోటు	రూ. 32,390.68 కోట్లు

అమరావతి: 2019-20 ఆర్థిక సంవత్సరానికి గాను ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి యనమల రామక ృష్ణుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ. 2.2677.53 కోట్లతో ఈ బడ్జెట్‌ను రూపొందించారు. ఇందులో రైతుల కోసం అన్నదాత సుఖీభవ అనే పథకాన్ని మంత్రి ప్రకటించారు. అన్నదాత సుఖీభవకు రూ. 5 వేల కోట్లు కేటాయించారు. అలాగే పలు కొత్త పథకాలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. రాష్ట్రంలో మొత్తం సంక్షేమ పథకాలకు 65,486 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. ఈజ్‌ఆఫ్ డూయింగ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని, ఇది చంద్రబాబు సమర్థ నాయకత్వం వల్లే సాధ్యమైందని మంత్రి యనమల రామక ృష్ణుడు అన్నారు. మంగళవారం అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి ప్రవేశపెట్టారు. వరుసగా మూడో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం దక్కడం సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు. హేతుబద్ధత లేకుండా జరిగిన విభజన వల్ల నష్టపోయామని అన్నారు. చారిత్రాత్మకమైన రాజధాని నగరం మన అమరావతి అని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అరకొర సాయం వల్ల సమస్యలు మరింత జటిలమయ్యాయని మంత్రి యనమల పేర్కొన్నారు.. అలాగే పలు కొత్త పథకాలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఇన్‌పుట్

మిగతా 2లో

ఏ పథకానికి ఎంతంటే..

అన్నదాత సుఖీభవకు రూ.5వేల కోట్లు
క్షత్రియ కార్పొరేషన్‌కు రూ.50కోట్లు
హౌస్ సైట్స్ భూ సేకరణకు రూ.500 కోట్లు
ఎమ్.ఎస్.ఎమ్.ఈ. ప్రోత్సాహానికి రూ.400కోట్లు
డ్రైవర్స్ సాధికార సంస్థకు రూ.150 కోట్లు
మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.100కోట్లు
వీటితో పాటు నిరుద్యోగ భ ృతిని రూ.2వేలకు పెంచిన ప్రభుత్వం
వ్యవసాయానికి రూ. 12, 732 కోట్లు
బీసీ వెల్ఫేర్ రూ.8,242
అటవీపర్యావరణానికి రూ. 491 కోట్లు
ఉన్నత విద్య- 3,171 కోట్లు
ఇంధన మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ రూ.5,473
సెకండరీ ఎడ్యుకేషన్ రూ. 22,783
పౌరసరఫరాలు- రూ. 3,763 కోట్లు
ఆర్థికశాఖకు రూ. 51, 841 కోట్లు
సాధారణపరిపాలన శాఖకు- రూ.1,117
వైద్యారోగ్యశాఖకు రూ. 10,032
హోంశాఖకు రూ.6,397 కోట్లు
గ ృహనిర్మాణశాఖకు రూ.4079
జలవనరులశాఖకు- రూ. 16,852 కోట్లు
పరిశ్రమలశాఖకు 4,114 కోట్లు
ఐటీకి 1006 కోట్లు

మిగతా 2లో

మమతకు సుప్రీం షాక్

సీబీఐ విచారణకు సహకరించండి

కమిషనర్ రాజీవ్‌కుమార్ కోర్టులో హాజరవ్వాలి





న్యూఢిల్లీ : సీబీఐపై యుద్ధం ప్రకటించిన పశ్చిమ బంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సుప్రీంకోర్టు షాకిచ్చింది. శారదా కుంభకోణం కేసులో కోల్‌కతా పోలీసు కమిషనర్ సీబీఐ విచారణకు హాజరు కావాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం మంగళవారం ఆదేశాలిచ్చింది. శారదా కుంభకోణంలో సిట్ చీఫ్‌గా ఉన్న రాజీవ్‌కుమార్‌ను విచారించేందుకు ఆదివారం కోల్‌కతా వచ్చిన సీబీఐ అధికారులను బెంగాల్ పోలీసులు అడ్డుకోవడం, సీబీఐ తీరును నిరసిస్తూ మమతా బెనర్జీ నడిరోడ్డుపైనే దీక్షకు దిగడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. విచారణకు వచ్చిన తమ అధికారులను అడ్డుకుని అరెస్ట్ చేయడంపై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

దీనిపై సుప్రీంకోర్టులో బెంగాల్ ప్రభు త్వం, సీబీఐ తమ వాదనలు కోర్టుకు వినిపించాయి. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం రాజీవ్‌కుమార్‌ను ప్రశ్నించేందుకు సీబీఐకి అనుమతి ఇచ్చింది. అయితే ఆయన్ని అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది. సుప్రీంకోర్టు తీర్పును మమతా బెనర్జీ స్వీకరించారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పు ప్రజా విజయమని పేర్కొన్నారు. సీబీఐ దర్యాప్తును తామెప్పుడూ అడ్డుకోలేదని.. వారు వ్యవహరించిన తీరుపైనే అభ్యంతరం తెలిపామని

మిగతా 2లో

పోలీస్ బైక్స్

ద్విచక్ర వాహనాలు పంపిణీ చేసిన డిఐజి జి పాలరాజు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏపీ సర్కార్ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువచేసి మరింత మెరుగైన సేవలు అందించేందుకు గాను విజయనగరం జిల్లా పోలీస్‌శాఖకు 44 ద్విచక్ర వాహనాలు అందచేసిందని విశాఖపట్నం రేంజ్ డిఐజీ జి.పాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మంగళగిరి హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చిన 44 వాహనాలకు ఆయన ప్రత్యేక పూజలు చేయించి జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు త్వరితగతిన సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పోలీస్ శాఖకు 44 వాహనాలు మంజూరు చేసిందన్నారు. స్టేషన్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు ఈ వాహనాలు అందచేయనున్నామన్నారు. అనుకోని పరిస్థి తులు ఎదురైనప్పుడు, అత్యవసర సమయాల్లో త్వరితగతిన గమ్యస్థా నాలకు చేరుకుని ప్రజలకు సేవలు అందచేయడానికి వీలు కలుగు తుందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎం.నర్సింహారావు, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, సిఐలు జి.రామకృష్ణ, వై.వి.శేషు, పోలీస్ పీఆర్వో పి.వి.ఎస్.ఎస్. కోటేశ్వరరావు, సీఐలు గురునాధరావు, శ్రీహరిరావు, రామకృష్ణ, శంకరరావు, రమేష్‌కుమార్, ట్రాఫిక్‌ఎస్‌ఐలు శ్రీనివాసరావు, భాస్కరరావు, ఆర్‌ఎస్‌ఐ రమేష్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




తుమ్మపాల డోర్స్ క్లోజ్

మూన్నాళ్ల ముచ్చటగా ఫ్యాక్టరీ.... దగాపడ్డ చెరకు రైతు

అనకాపల్లి, న్యూస్‌లీడర్ : అనకాపల్లి వీవీ రమణ సహకార చక్కెర కర్మాగారం మరో మారు మూతపడింది. ఫ్యాక్టరీ తెరుచుకుందని రైతులు సంబరాలు చేసుకున్నంతసేపు కూడా పట్టలేదు. ఇంతలోనే ఫ్యాక్టరీకి తాళం పడిపోయింది. ఇది ప్రజా ప్రతినిధులు, అధికారుల వైఫల్యంగానే చూడాలి. తాజాగా ఫ్యాక్టరీ మూతపడడంతో సుమారు 1500 టన్నుల చెరకు యొక్క రసం నేలపాలు అయినట్లైంది. 30.58 కోట్ల గ్రాంటు బూడిదలో పోసిన పన్నీరే అయింది. మూడు నెలల క్రితమే ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెరకు రైతుకు మూడురోజుల్లో చెల్లింపులు నేరుగా రైతుల ఖాతాలకు వేస్తామని ఉత్సవాలు నిర్వహించి మరీ స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఢంకా భజాయించారు. అయితే, ఫ్యాక్టరీ మొదలుపెట్టి 40 రోజులు అయినా రైతులకు చెల్లింపులు లేవు. ఎమ్మెల్యేకూడా పత్తాలేదు. ఫ్యాక్టరీ క్రషింగ్ కు ముందు వారానికి ఒకసారి ఫ్యాక్టరీకి వచ్చి హాడావుడి చేసిన

మిగతా 2లో

జగమేమాయ!



వాకపల్లి కేసు విచారణ

నాలుగు రోజుల పాటు దర్యాప్తు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ జిల్లా వాకపల్లిలో 11 మంది గిరిజన యువతులపై జరిగిన సామూహిక అత్యాచారం కేసు పునర్విచారణ మంగళవారం ప్రారంభమైంది. 2017 సెప్టెంబరులో సుప్రీంకోర్టు ఉత్తర్వుల తరువాత విశాఖలోని ప్రత్యేక కోర్టు జనవరి 2018లో విచారణ ప్రారంభించింది. ఇప్పుడు మళ్లీ కేసు విచారణ చేపట్టారు. ఈనెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు బాధితులు 11 మందిని విచారణ చేయనున్నారు. బాధితులు 11 మందిలో ఇద్దరు మృతి చెందారు. మంగళవారం మొదటి, మూడవ బాధితురాలుని విచారణ చేశారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపడంతో ముందు కేసు హైకోర్టు పరిధిలోకి వెళ్లింది. కానీ, ఎలాంటి ఆధారాలు లేవంటూ హైకోర్టు కేసును తోసిపుచ్చింది. దీంతో బాధిత మహిళలు సుప్రీంకోర్టులో కేసు వేశారు. స్పందించిన కోర్టు న్యాయం చేయాలని సూచించింది. దీంతో మళ్లీ విచారణ ప్రారంభమైంది. ఈ కేసు విచారణకు సంబంధించి ఆరు నెలల్లో పూర్తి చేయాలంటూ ఏపీ సర్కారును సుప్రీంకోర్టు ఆదేశించింది కూడా బాధితుల ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని మేజిస్ట్రేట్ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ పోలీస్ అధికారి

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | బుధవారం 6-2-2019

10లోగా బదిలీల ప్రక్రియ పూర్తి చెయ్యండి

(మొదటిపేజీ తరువాయి)

10 తరువాత ఎటువంటి బదిలీలు/ప్రమోషన్లు, సంక్షేమపథకాల ప్రకటనలు చేయకూడదని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎలక్షన్లు జరుగనున్న ఏడు జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పదవ తేదీలోగా ఉద్యోగుల బదిలీ ప్రక్రియ పూర్తి చేయమని, మిగిలిన ఆరుజిల్లాలైన ప్రకాశం, కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం, నెల్లూరులలో ఈ నెలాఖరుకి బదిలీలు/ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేయమని ఆదేశించింది.

వాకపల్లి కేసు విచారణ

(మొదటిపేజీ తరువాయి)

ఒకరు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు ఆ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఆరు నెలల్లో కేసు విచారణను పూర్తి చేయాలని జస్టిస్ అరుణ్ మిశ్రా, ఎంఎం.శంతనగౌడెర్‌లతో కూడిన ధర్మాసనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు కావాలనే విచారణను ఆలస్యం చేస్తున్నారని బాధితుల తరపున కోర్టుకు హాజరైన న్యాయవాది వృందా గ్రోవర్ ఆరోపించారు కూడా. ప్రస్తుతం ఎస్సీ / ఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్ నివారణ ప్రకారం ఈ కేసులో ప్రత్యేక ప్రజా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సూర్యప్రకాశరావు, సహాయన్యాయవాదిగా వసుద నాగరాజు ఉన్నారు. విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో బాధితుల సాక్ష్యాలు విచారణ ప్రారంభమవుతుండటంతో కేసు కీలకమైన దశకు చేరుకుంది.

వైసీపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఈశ్వరి





విశాఖపట్నం, న్యూస్ లీడర్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా పలివెల్ల ఈశ్వరిని నియమించారు. ఈ సంద ర్భంగా ఆమె విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్‌ని, విశాఖ పార్లమెంట్ మహిళా విభాగం అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ, పార్టీలో చాలాకాలంగా తాను పనిచేస్తున్నానని, పార్టీ బలోపే తం కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని చెప్పారు. తన సేవలకు గుర్తిం పుగా పార్టీ గౌరవించి ఈ పదవిని ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తంచేశారు. తాను పార్టీ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా, వచ్చేఎన్నికలలో వైసీపీని గెలిపించేందుకు పాటుపడతానని ఈశ్వరి అన్నారు. విశాఖలో మొత్తం సీట్లు వైసీపీ గెలుచుకునేలా చూస్తామని ఆమె చెప్పారు. పార్టీ కార్యక్రమాలను కార్యకర్తలకు వివరించడం ద్వారా జనంలోకి వెళ్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 35వార్డు అధ్యక్షులు కట్టుమూరి సతీష్, పి.దుర్గ, గోవింద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాల డోర్స్ క్లోజ్

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే తరువాత ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడడంలేదు. సరైన సన్నద్ధతి లేకుండా ఫ్యాక్టరీ క్రషింగ్‌నకు వెళ్లలేమని చెప్పలేని వెన్నుముఖలేని యాజమాన్యం ఎమ్మెల్యే ఒత్తిడికి తలొగ్గి భారీ అపరాధమే చేసింది. 11వేల టన్నులు చెరకు క్రషింగ్‌చేసి కేవలం 2300 బస్తాల చక్కెర మాత్రమే ఉత్పత్తిచేసి పంచదార కూడా వినియోగ యోగ్యం కాక బెల్లం తయారీదార్లకు మాత్రమే ఉపయోగపడేలా తయారైంది. గత వారంరోజులుగా ఫ్యాక్టరీ క్రషింగ్‌నకు నోచుకోలేదు. దీనికి కారణం బెనాసిస్ కొరత. దీనివలన క్రషింగ్ నిలుపుదలకు ముందు గానుగాడిన సుమారు 1500 టన్నుల చెరకు రసం గ్రీవర్‌లో కుళ్లిపోయి దుర్వాసన రావడంతో గత్యంతరంలేక నేలపాలు చేశారు. అంతేకాకుండా హెనాపరేటర్, సుగర్ ఫ్యాక్టరీలోఉన్న వందలాది టన్నుల ముడి చక్కెరలో కూడా బాక్టీరియా ఉత్పత్తి చెందటం వలన అది పంచదారగా కాక మొలాసిస్‌గా వచ్చే అవకాశం ఉంది. బ్రాయిలర్, మాన్యుపేక్చరింగ్ విభాగాల్లో గల లోపాల వలన బ్రాయిలర్‌కు విపరీతంగా ఫ్యూయల్ అవసరం అవుతుంది. అయితే ఇది యాజమాన్యం సమకూర్చలేనంత బ్రహ్మపదార్థం ఏంకాదు. ప్రక్కనే ఉన్న గోవాడ, సామర్లకోటలోగల డెక్కన్ సుగర్స్, పాలకొండలోగల ఐడీ ఫ్యారీలాంటి కర్మాగారాల్లో ఇబ్బడిముబ్బడిగా బెనాసిస్ లభిస్తుంది. కానీ యాజమాన్యం మాత్రం ఒక్క గోవాడ ఫ్యాక్టరీలో తప్ప మిగతా కర్మాగారాల నుంచి బెనాసిస్ సేకరణకు పూనుకోలేదు అందుకు కారణం రవాణా చార్జీలే అయితే ప్రస్తుతం ప్రతీరోజూ ఫ్యాక్టరీ చూస్తున్న కష్టాలతో పోల్చితే రవాణా చార్జీలు 1శాతంకూడా ఉండవు. ప్రస్తుత ఎండీ చాలా సీనియర్, సమర్ధుడు అయినప్పటికీ ఈ రకమైన చర్యలు చేపట్టక పోవడానికి చాలా బలమైన కారణాలే ఉండవచ్చని ఉద్యోగులు భావిస్తున్నారు. 13,500 మంది రైతులతో 154 గ్రామాల్లో నాలుగు నియోజకవర్గాల్లో ఘనకీర్తి చెందిన ఫ్యాక్టరీ ఇపుడు అధోగతిలో ఉంది. గత ఎన్నికలలో వాగ్ధానం మేరకు నిధులు తెచ్చి ఫ్యాక్టరీ తెరిచాం అనే నినాదంతో వచ్చే ఎన్నికలకు వెళ్లాలనే ప్రభుత్వ భావన పూర్తిగా నెరవేరలేదు సరికదా చెరకు రైతులను మరింత కష్టాల పాలు చేసింది. గత సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం చెరకు మద్దతు ధర 2550 రూపాయలు ప్రకటించగా ప్రక్కనేఉన్న ఏటికొప్పాక, తాండవ, పాలకొండ, బొబ్బిలి కర్మాగారాలు 2450 రూపాయలు టన్ను చెరకుకు చెల్లించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2612.50 రూపాయలు టన్నుకు మద్దతు ధర ప్రకటించగా కాకినాడకు చెందిన ఒక రవాణా కాంట్రాక్టర్ టన్ను చెరకుకు 2200 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. అదీకాక ప్రభుత్వం టన్నుకు 30కేజీల వ్యర్థాల కోతగా నిర్ణయించగా ఈ కాంట్రాక్టర్‌కు టన్ను చెరకుకు 50 నుంచి 70 కేజీల వరకు చెరకు వ్యర్థాల పేరుతో కోత విధిస్తున్నట్లు తెలుస్తుంది. ఫ్యాక్టరీ తిరుగుతుందని మిగతా కర్మాగారాల చెరకు కొనుగోలుకు రాలేదు. దీంతో ఫ్యాక్టరీకోసం చెరకు నరికిన రైతులు ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేయనందును ఆ చెరకు పాడైపోతుందని అయినకాడికి అమ్ముకుంటున్నారు.

2200 రూపాయలకు రైతుల వద్ద చెరకు కొను గోలు చేస్తున్న కాంట్రాక్టర్ ఏటికొప్పాక ఫ్యాక్ట రీకి 2600 రూపాయలకు చెరకు అమ్ముతూ రవాణా చార్జీల నిమిత్తం సుమారు 400 రూపాయలు పొందుతున్నట్లు తెలుస్తుంది. ఇది రైతుల అసహాయతను సొమ్ము చేసుకొని ఒక చీకటి వ్యాపారం. దీనికి రెండు ఫ్యాక్ట రీల యాజమాన్యాలు పూర్తిగా సహకరిస్తూ తగిన ఫలం పొందుతూ ఉండవచ్చు.

అధిక పెట్టుబడులు, కరువు కాటకాలు ఎదుర్కొని ఆరుగాలం శ్రమించిన రైతు గత సీజన్ కంటే టన్నుకు 250 రూపాయలు నష్టపోతు న్నాడంటే అందకు కారణం పూర్తిగా ఎమ్మెల్యే అసమర్థల అని చెప్పక తప్పదు. 30కోట్ల ప్రజాధనం ఫ్యాక్టరీకి కేటాయించిన ప్రభుత్వం అందుకు తగిన ప్రతిఫలం దక్కకుండా రైతులలోను, కార్మికులలోను తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుంది.

యనమల అకౌంట్స్

(మొదటిపేజీ తరువాయి)

సబ్సిడీతో 39.33 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుందని మంత్రి పేర్కొన్నారు. విశ్వ విత్తన కేంద్రంగా ఏపీని చేస్తున్నామని యనమల స్పష్టం చేశారు. రూ.2.5 లక్షల రాయితీతో ట్రాక్టర్ల పంపిణీ చేసినట్లు యనమల తెలిపారు. కర్నూలులో రూ.650 కోట్లతో మెగా సీడ్ పార్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్టీఆర్ జలసిరి 2వ దశలో 35,508 మందికి లబ్ది చేకూరిందన్నారు. ఎన్టీఆర్ జలసిరి ద్వారా 88,780 ఎకరాలు సాగులోకి వచ్చిందని, బిందు సేద్యం ద్వారా 7.25 లక్షల రైతులకు లబ్ది చేకూరిందన్నారు. 7.3 లక్షల హెక్టార్లు సస్యశ్యామలం అయ్యాయని, నాలుగేళ్లలో కౌలు రైతులకు పంట రుణాలను.. రూ.272 కోట్ల నుంచి రూ 4,957 కోట్లకు పెంచామన్నారు. 11.06 లక్షల మంది కౌలు రైతులు రుణాలు పొందనున్నారని, 83,396 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు అభివృద్ధి చేశామని యనమల పేర్కొన్నారు. పశుగ్రాసం అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించామన్నారు. పశువులపై బీమా కోసం రూ.200 కోట్లు కేటాయించామని, ఆక్వాపై విద్యుత్ టారిఫ్ రూ.4.13 నుంచి రూ. 2కు తగ్గించామన్నారు. నాలుగున్నరేళ్లలో వ్యవసాయంపై రూ.81,554 కోట్ల వ్యయం చేసినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి యువనేస్తంతో 4.3 లక్షల మంది లబ్ది పొందారని, 8.66 లక్షల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించినట్లు యనమల పేర్కొన్నారు. ప్రైవేటు రంగాల ద్వారా 7.7 లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు. 42 వేల ఉద్యోగాల నియామకాలకు అనుమతులు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. రెవెన్యూ వ్యయం రూ. లక్షా 80, 369 కోట్లని, క్యాపిటల్ వ్యయం రూ. 29,596 కోట్లు కాగా.. బడ్జెట్ అంచనా 18.38 శాతం పెరిగిందన్నారు. రెవెన్యూ మిగులు రూ. 2,099 కోట్లని, ఆర్థికలోటు రూ.32, 390 కోట్లని.. ఆర్థికలోటు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.03 శాతమని యనమల వెల్లడించారు.

వ్యవసాయంలో గణనీయమైన అభివృద్ధి

వ్యవసాయంలో గణనీయమైన అభివ ృద్ధి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం వ్యవసాయం-అనుబంధ రంగాలపై అసెంబ్లీలో చర్చలో భాగంగా సీఎం మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ఎరువులు, విత్తనాలు దొరక్క దిగుబడి తగ్గిపోయి రైతులు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. కరెంట్ కోసం రాత్రుళ్లు పొలాలకు వెళ్లి చనిపోయిన ఘటనలు ఉన్నాయన్నారు. దేశంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకొచ్చిన ఘనత టీడీపీదే అని సీఎం తెలిపారు.

వ్యవసాయానికి కేటాయింపులే కాకుండా అభివృద్ధి కూడా చేయగలిగామన్నారు. వ్యవసాయంలో వృద్ధి ఏపీలో 11 శాతం ఉండగా, దేశంలో 2.4 శాతంలో ఉందని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయగలిగామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం తీసుకొస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

వైసీపీలో చేరిన నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు



విశాఖపట్నం, న్యూస్ లీడర్ : వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజక వర్గ సమన్వయకర్త డాక్టర్ పివిఆర్ మూర్తి ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మ ణ సంఘం సభ్యులు వైసీపీ లో చేరారు. వీరిని మూర్తి సాదరంగా ఆహ్వానించి కండు వాలు కప్పి స్వాగతించారు., వైసీపీలో చేరినవారిలో ఉప్పుడి కృష్ణ, తాడివలస జగన్నాధం, అచ్చిబాబు, టి.సా యిబాబు, యు.శ్రీనివాసరావు, కె.సాయిరాం, రమణ, శివ, సంఘంప్రతినిధులు ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నవరత్నాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తామన్నారు.

ఏ పథకానికి ఎంతంటే...

(మొదటిపేజీ తరువాయి)

కార్మిక ఉపాధి కల్పనకు 1225 కోట్లు
న్యాయశాఖకు 918 కోట్లు
అసెంబ్లీకి 149 కోట్లు
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు 7979 కోట్లు
మైనార్టీ వెల్ఫేర్‌కు రూ. 1308 కోట్లు
ప్లానింగ్‌కు 1403 కోట్లు
పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ రూ. 35,182 కోట్లు
రెవెన్యూశాఖకు రూ. 5546 కోట్లు
రియల్ టైమ్ గవర్నెన్స్ 172 కోట్లు
స్కిల్ డెవలప్‌మెంట్ 458 కోట్లు
సోషల్ వెల్ఫేర్‌కు రూ. 6861 కోట్లు
రోడ్లు భవనాలశాఖకు రూ. 5382 కోట్లు
మహిళాశిశు సంక్షేమశాఖకు రూ. 3408 కోట్లు
యువజన క్రీడలు రూ. 1982 కోట్లు
చిన్నమధ్యతరహా పరిశ్రమలకు రూ. 400 కోట్లు
డ్రైవర్ సాధికార సంస్థకు రూ. 150 కోట్లు
క్షత్రియ కార్పొరేషన్‌కు రూ. 50 కోట్లు
ధరల స్థిరీకరణ నిధికి రూ. 1000 కోట్లు
యాంత్రీకరణకు రూ. 300 కోట్లు
మత్స్యశాఖ అభివ ృద్ధికి రూ. 100 కోట్లు
ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ. 14,367 కోట్లు
ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ. 5,385 కోట్లు
బీసీ సబ్‌ప్లాన్ కింద రూ. 16,226 కోట్లు
మైనార్టీ సబ్‌ప్లాన్ కింద రూ. 1,304 కోట్లు
పసుపు- కుంకుమ కింద రూ. 4 వేల కోట్లు
బీసీల కార్పొరేషన్‌కు రూ. 3 వేల కోట్లు
ముఖ్యమంత్రి యువనేస్తానికి రూ. 1200 కోట్లు
డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ. 1100 కోట్లు
చంద్రన్న బీమాకు రూ. 354 కోట్లు
అన్నా క్యాంటీన్లకు రూ. 300 కోట్లు
చేనేతలకు రూ. 225 కోట్లు
9,10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి రూ. 156 కోట్లు
చంద్రన్న పెళ్లి కానుక కింద బీసీలకు రూ. 175 కోట్లు
చంద్రన్న పెళ్లి కానుక కింద ఎస్సీలకు రూ. 128 కోట్లు
మైనార్టీలకు దుల్హన్ పథకం కింద రూ. 100 కోట్లు
ఎన్టీఆర్ విదేశీ విద్యకు రూ. 100 కోట్లు
పెన్షన్ కింద వ ృద్ధాప్య, వింతంతువులకు రూ. 10,401 కోట్లు

మమతకు సుప్రీం షాక్

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. మోదీ, అమిత్ షా ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారారని, తమ యుద్ధం బీజేపీపైనేనని స్పష్టం చేశారు. మొత్తానికి సుప్రీంకోర్టు తీర్పుతో మమత రెండు రోజులుగా దీక్ష నిర్వహిస్తున్న సంగతి విధితమే. క్యాబినెట్ సమావేశం కూడా అక్కడే నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. పదమూడేళ్ల కిందట ప్రతిపక్ష నేతగా నాటి కమ్యూనిస్ట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సింగూర్ భూముల వ్యవహారంపై మమత 26 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఆ తర్వాత ఆమె దీక్ష చేపట్టిన సందర్భం రాలేదు. తాజాగా మోదీ సర్కారుపై సీఎం హోదాలో యుద్ధం ప్రకటించారు. మెట్రో ఛానల్ వద్ద దీక్షా వేదికనే మమత క్యాబినెట్ సమావేశానికి వినియోగించుకున్నారు. దీన్నే సమావేశ మందిరంగా మార్చడంతో సోమవారం మధ్యాహ్నం 1.20 గంటలకు క్యాబినెట్ భేటీ నిర్వహించారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఈ సమావేశంలో చర్చించారు. ఆర్థిక మంత్రి అమిత్ మిత్రా అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ భేటీలో 20 నిమిషాలు పాల్గొన్న మమత తిరిగి దీక్షలో కూర్చున్నారు.

అడ్డం తిరిగింది

(మొదటిపేజీ తరువాయి)

ఉండేదని అప్పట్లో పనిచేసిన ఐఎఎస్, ఐపీఎస్ అధికారులే చెబుతారు. విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌కు 2014 తరువాత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు వైఖరిలో బాగా మార్పు వచ్చిందని అంటారు. అప్పట్లో ఆయన తన సొంత సామాజికవర్గాన్ని చేరదీసేందుకు సైతం ఇష్టపడేవారు కాదంటారు. ఓ మోడల్ సీఎంగా ఉండేందుకు ఆయన ఆరాటపడేవారని కూడా దగ్గరగా చూసిన వారు చెబుతారు. అప్పట్లోనూ తన సొంత సామాజికవర్గానికి చెందిన వారికి బాబు ఆదరించినా ఇంతలా బాహాటంగా ఉండేది కాదన్నది వారి వాదన. అయితే, గడచిన అయిదేళ్ల కాలంలో మాత్రం బాబు ఇలాంటి మొహమాటాలకు పక్కన పెట్టి మరీ తన వారిని దగ్గరకు తీశారని, ఆ విషయంలో విమర్శలను సైతం ఆయన పట్టించుకోలేదని చెబుతారు. నిజానికి తన మనిషి అనుకుంటే ఎంత దూరమైనా వెళ్లి మరీ సాయం చేసే నైజం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌ది. బాబును సైతం ఆ బాటలో నడవమని పార్టీలోని వారే గతంలో పోరేవారంటారు. కానీ, బాబు అప్పట్లో ఎందుకనో అలా చేయలేకపోయారు. కానీ, తాజా పదవీకాలంలో మాత్రం తెగించి ముందుకు సాగారని చెబుతారు. ఈ కారణంగానే ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత టీడీపీ సర్కార్‌పై బలమైన కుల ముద్ర ఒకటి ఏర్పడింది. అయితే, రాజకీయ విమర్శలు చేసేంతగా ఎపుడూ ఇది రచ్చ కాలేదు. ప్రతిపక్ష పార్టీలు సైతం ఈ విషయంలో సంయమనంతోనే వ్యవహరిస్తూ పరోక్షంగా విమర్శలు చేసేవి. అప్పట్లో జనసేన అధినేత చేసిన వరుస విమర్శల సారాంశం కూడా ఇదే అయినప్పటికీ ఆయన పేరు పెట్టి ఫలనా కులం అని ఎక్కడా చెప్పలేదు. సామాజిక అసమా నతలు, సంఘర్షణలు తలెత్తకుండా చూసుకోవాలంటూ టీడీపీకి పరోక్షంగా చురకలు అంటించారు. ఇక, వైసీపీ అయితే బాబు తన చుట్టూ ఉన్న వారికే అన్నీ దోచిపెడు తున్నారన్న విమర్శలకే పరిమితం అయ్యారు తప్ప నేరుగా ఓ కులాన్ని ఎపుడూ బయటపెట్టలేదు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు జగన్ చేసిన తాజా విమర్శ ఏపీ రాజకీయాల లోనే అరుదైనదిగానే చూడాలి. జనాంతికంగా అనుకుంటున్న మాటలు, రాజకీయ పార్టీల పరోక్ష విమర్శలు నిజం అని చెప్పేలా జగన్ ఆరోపణలు ఉన్నాయని అంటున్నారు. దీనిపై ఇంతవరకూ టీడీపీ బాహాటంగా పెద్దగా స్పందించినదైతే లేదు. ఎందుచేతనంటే ఇది కులపరమైన అంశం. చాలా సున్నితమైన వ్యవహారం. నిజానిజాలు ఎలా ఉన్నా కుల చిచ్చు అన్నది చాలా ప్రమాదకరమైనది అని అందరూ అంగీ కరించాల్సిందే. అది కనుక ముదిరితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. దీనిపైన చంద్రబాబు ప్రతీ రోజూ నిర్వహించే టెలి కాన్ఫరెన్స్‌లో మాత్రం నాయకులతో తన భావాలను పంచుకున్నట్లుగా తెలుస్తోంది. ఏపిలో ఒకే కులానికి చెందిన వారికి పోలీస్ ప్రమోషన్లు వచ్చాయన్న ఆరోపణపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా సమాధానం ఇచ్చినట్లు కనిపించలేదు. ఆయన టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారని ఓ కదనం వచ్చింది. 'తన పార్టీలో, ప్రభుత్వంలో అన్ని కులాలూ ఉన్నాయని.. జగన్ ఒక కులానికి వంతపాడుతున్నారని, అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. 'కులాలకు, అధికా రులకు సంబంధమేంటి..? ఏ కులానికి చెందిన కార్యద ర్శులు ఎక్కువగా ఉన్నారు..? దాదాపు అన్నికులాల వాళ్లు ఉన్నారు. మంత్రుల్లో నలుగురు రెడ్లు ఉన్నారు. ఏకులానికి అన్యాయం జరిగింది...? సామాజిక న్యాయం చేయడంలో నేను ముందుంటా' అని స్పష్టం చేశారు."అని ఉంది. జగన్ అడిగిన ప్రశ్నకు నేరుగా సమాధానం ఇచ్చినట్లు కనిపిం చలేదు. ఇంతకీ ఒకే కులంవారు 37 మందికి డీఎస్పీలకు గానూ, ముప్పై ఐదు మంది తన సామాజికవర్గం వారు కాదని చెప్పినట్లు అనిపించలేదు. జగన్‌కే కులపిచ్చి ఉందని, దాన్ని తమ ప్రభుత్వానికి ఎలా అంటగడతారని బాబు అన్న ట్లుగా చెబుతున్నారు. . ఇక, దీనిపై హెూం మంత్రి చినరా జప్ప మాత్రం పదోన్నతులు, బదిలీలు అన్నవి సాధారణమైన విషయాలని, వాటిలో అర్హత తప్ప కులం జోక్యం ఉండదని చెప్పుకొచ్చారు. ఇలా ప్రతిస్పందనలు టీడీపీ నుంచి వచ్చినా నేరుగా జగన్ అన్నది తప్పు. తాము అలా చేయలేదని టీడీపీ గట్టిగా వివరణ ఇవ్వకపోవడం గమనార్హం.

సరిగ్గా ఇక్కడే టీడీపీ కార్నర్ అవుతోందని అంటున్నారు. టీడీపీ కనుక మేము అలా చేయలేదు అంటూ సరైన వివరణ, కచ్చితమైన జాబితా కనుక విడుదల చేస్తే వైసీపీ అధినేత చేసిన ఆరోప ణలు బూటకమని తేలిపోయి ఆ పార్టీకే బూమరాంగ్ అవు తుంది. అలా కాకుండా పరోక్ష విమర్శలతో, వివరణలతో సరిపెడితే మాత్రం జనంలో ఉన్న అభిప్రాయం మరింతగా బలపడి ఎన్నికల వేళ అది అధికార పార్టీకే మైనస్‌గా మారే అవకాశాలు ఉంటాయి. ఏది ఏమైనా కులం తేనే తుట్టను జగన్ కదిల్చారు. డేరింగ్‌గా బాణాన్ని బాబు మీద గురి పెట్టారు. దీని వల్ల వచ్చే లాభనష్టాలను అన్నీ అంచనా వేసుకున్న మీదటనే ప్రతిపక్ష నాయకుడు ఇలా బహిరంగంగా కుల ప్రస్తావన చేశాడనుకోవాలి. పర్యావశానాలు ఎలా ఉంటాయన్నది కొద్ది రోజులలో తేలిపోతుంది. ఏది ఏమైనా ఇపుడు జగన్ వేసిన కులం బాణం టీడీపీకి బాగానే గుచ్చుకుందనుకోవాలి.



వైద్య ఆరోగ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ కె. భాస్కర్. -న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

మానవ హక్కుల రక్షణలో రాజీలేని పోరాటం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాబూఖాన్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణకు ఎన్నో విధాలుగా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ పాటుపడుతోందని రాష్ట్ర అధ్యక్షులు ఎండి బాబుఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కమిటీలో ఉన్న విద్యావేత్తలు, అనుభవజ్ఞులైన వ్యక్తుల ద్వారా బాధిత వ్యక్తులకు భరోసానిస్తూ హన నం కాబడుతున్న హక్కుల పరి రక్షణపై ప్రభుత్వ ఏజె న్సీల ద్వారా సత్వర న్యాయానికి పాటుపడుతోం దన్నారు. సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి నిరంతరం కృషి చేస్తోందని, ప్రజాసమస్యల ను గుర్తించి శాస్త్రీయంగా అధ్యయనం చేయడం, సమ స్యలు జటిలం కాకుండా, సత్వర న్యాయం కోసం పోరాటం, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగంకలుగకుండా చూడడం, వివిధ రంగాల్లో నిష్ణాతులైన అనుభవజ్ఞులతో శిక్షణ ఇవ్వడం, నవస మాజ నిర్మాణానికి పాటుపడడం, చిన్నారులపై, యువతులపై, వృద్ధులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, రక్షణ కవచంగా నిలబడడం, ఉచిత న్యాయ సలహా వైద్య విద్య కార్యక్రమాల ద్వారా బాధ్యతగల ఎన్‌జిఓ గా నిలవడం తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు.

టీడీపీని విమర్శించే స్థాయి బీజేపీకి లేదు

రాష్ట్ర కార్యదర్శి ఎండీ నాజీర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ నాజీర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజల మన్నలను అందుకుంటున్న రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబును విమర్శించే స్థాయి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు లేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ నాజీర్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పర్యటించిన అమిత్‌షా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ చంద్రబాబు అవినీతి పరుడని విమర్శిండం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. హత్యకేసులో ముద్దాయిగా ఉన్న ఆయనకు జాతీయ పార్టీ అధ్యక్షునిగా, కేంద్రమంత్రిగా ఉండడానికి అర్హత ఉందా ఆని నజీర్ ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బాబుకు వ్యక్తిగతంగా విమర్శించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అవినీతి పేరుకుపోయిందని విమర్శించారని వాస్తవాలు తెలుసుకుని షా మాట్లాడితే బాగుంటుందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అవినీతి ఉందో లేదో గాని ఇక్కడ చంద్రబాబు పాలనతో అవినీతికి ఆస్కారం లేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. విలువలులేని వ్యక్తి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడని అటువంటి కన్నా బాబుపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు, కన్నా గురించి గుంటూరు జిల్లాలో ఏ ఒక్కరికి అడిగినా ఆయన అవినీతి అక్రమాల గూర్తి తెలుస్తుందన్నారు. చంద్రబాబుపై లేనిపోని అరోపణలు చేస్తే నాయకులు అయిపోరన్న విషయాన్ని ఆయన గుర్తెరగాలన్నారు. రాష్ట్రానికి బీజేపీ ఎలా మోసం చేసిందో ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో మీ సత్తా ఏమిటో ప్రజలే చెబుతారన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో గెలుపొందిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకూడా చంద్రబాబును విమర్శిస్తున్నారని ఎమ్మెల్యేగా మీరు ఎలా గెలిచారో ఒక్క సారి గుర్తు తెచ్చుకుంటే బాగుంటుందన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని ఆరోపణలు చేయాలని అలా కాకుండా తమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై లేని పోని ఆరోపణలు చేస్తు సహించేది లేదని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కలవరపెడుతున్న ట్రాయ్ నిబంధనలు

అయోమయంలో వినియోగదారులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కేబుల్ వ్యవస్థలో ట్రాయ్ ప్రవేశపెట్టిన నూతన టారిఫ్‌లు కేబుల్‌వినియోగదారులను తీవ్ర కలవరపాటుకు గురి చేస్తోంది. ఈ నెల ఆరునుంచి అమలు కానున్న టారీ ఫ్‌లు వినియోగదారుల పాలిట శాపంగా మారుతోందని సీమాంధ్ర కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసో సియేషన్ అధ్యక్షుడు పక్కి దివాకర్ ఆవేదన వ్యక్తం చేశా రు. నగరంలోని స్థానిక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ నూతన టారిఫ్ వల్ల ప్రభుత్వ వినియోగదారులకు అతి తక్కువ ధరకే కేబుల్ టీవీ వినోదం అనే భ్రాంతికల్పించి వినియోగదారులను దోచుకుంటున్నారన్నారు. ఇప్పటివరకు రూ 250లకే 300నుంచి 500ఛానెళ్లు అందిస్తుంటే ఈ నూతన విధానం అంతకుమించి చెల్లించాల్సి వస్తోందన్నారు. రూ 130 ల బేసిక్‌ప్లాన్ పెట్టి దానికి అదనంగా జీఎస్టీ తదితర టాక్సులు కలిపితే రూ 154లు చెల్లించాలని, మనకు కావాల్సిన ప్యాకేజీ అక్టివేట్ చేసుకునే ధరతోపాటు జీఎస్టీ చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రతి పే ఛానల్‌కు ఎమ్మార్పీ ప్రకటిస్తూనే జీఎస్టీ అదనం అంటున్నారని ఆవేదన చెందారు.

పే చానల్ ఒకవైపు విని యోగ దారులనుంచి డబ్బులు వసూళ్లు చేస్తూనే మరో పక్క ప్రకటనల ఆదాయం ఇలా రెండు చేతులా సంపా దిం చుకుంటుంటే మరి ప్రభుత్వం వాటిని ఎందుకు నియంత్రించడం లేదని ప్రశ్నించారు. 6వతేదీనుంచి పే ఛానళ్లు అన్ని నిలిపివేస్తారని, ఈ పోరాటంలో విని యో గదారుల భాగస్వామ్యం, సహకారం కావాలని కోరారు.

ప్రేమికుల రోజును బహిష్కరించండి

జన జాగరణ సమితి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జేజేఎస్ నేతలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ఫిబ్రవరి 14ను వాలెంటేన్‌డేగా జరుపుకోవడం మన సంస్కృతి సంప్రదాయం కాదని జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ కె వాసు అన్నారు. మంగళవారం వీజేఎఫ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి కాదన్నారు. ప్రేమికల రోజును బహిష్కరించమని ప్రభోధిస్తూ గోడ పత్రికను ఆవిష్కరించారు. ప్రేమి కుల రోజు పేరుతో యువతీ యువకులు విచ్చలవిడి లైంగిక విశృం కలత్వానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వేడుకలద్వారా సమాజంలో విలువలు పతనం అవుతున్నాయని, యువతను మాద క ద్రవ్యా లకు బానిసలను చేసి వేలకోట్ల రూపాయలు విదేశీ యులు ఆర్జిస్తున్నారని విమర్శించారు. ఇటువంటి మాదక ద్రవ్యాల విని యోగం వల్ల యువతలోని నైపుణ్యం, మేదస్సు బుగ్గిపాలు అవుతోందని ఆవేదన చెందారు. ఇటువంటి వేడుకలు చిన్నారుల్లో విషపు బీజాలు నాటు తున్న కారణంగా తల్లి దండ్రులు తల్లడిల్లిపోతున్నారన్నారు. ఇటువంటి ఉపద్రవాలను అధిగమించడానికి జన జాగరణ సమితి గోడ పత్రికలు, కరపత్రాలు, చైతన్య సదస్సుల ద్వారా యువతను జాగృతం చేస్తుందన్నారు. ప్రేమికులరోజైన ఫిబ్రవరి14ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ తిరుపతి, విజయవాడ, విశాఖ వంటి నగరాల్లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దానేష్, జనజాగరణసమితి నగర ఇంఛార్ సునీల్ కుమార్, పరివార్ ఇన్‌ఫ్రా ఛైర్మన్‌వంశీ యాదవ్, జెజెఎస్‌నాయకులు లోకేష్, దుర్గాప్రసాద్, అనుదీప్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డులో జనసేన జనబాట

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జనసేన జనబాట కార్యక్రమంలో భాగంగా 33వ వార్డు సంతోషిమాత గుడి దగ్గర విశాఖ ఉత్తర నియోజకవర్గ జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ అధ్వర్యంలో ఇంటింటికి జనసేన ఎని కల మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల గుర్తు గాజుగ్లాసుని పరిచయం చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్ల డుతూ మహిళలు జనసేన పార్టీని బాగా ఆదరిస్తున్నారని, గాజుగ్లాసు గుర్తు మహిళల మనస్సుల్లో ముద్రించుకుపోయిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాంబాబు, రంగరావు, కాజ సత్య, భాస్కర్, గోపికల్యాణ్, విఠల్, మురళి సత్యవతి, అప్పలనరసమ్మ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న పసుపులేటి ఉషాకిరణ్

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



నేత్ర వైద్య శిబిరాన్ని సందర్శించిన డాక్టర్ పీవీఆర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వైసీపీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో దొండపర్తి రామాలయం వద్ద ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ పైడి రమణమూర్తి హాజరయ్యారు. కార్యక్రమంలో 15వ వార్డు ప్రెసిడెంట్ నీలపు సర్వేశ్వర రెడ్డి, జి.లోకేష్ రెడ్డి, పి.అజయ్ రెడ్డి(యూత్ ప్రెసిడెంట్), కె.కన్నా రెడ్డి, పి.ప్రసాద్, సీహెచ్ వేణుగోపాల్ రెడ్డి ఎస్.ప్రసాద్ రెడ్డిన, ఎస్.నరసింగ్ రెడ్డి, పి.సూరిప్రకాష్ రెడ్డి, ఎం.గణేష్ రెడ్డి, కె.మధు, కనకరవు పాల్గొన్నారు.

37వార్డులో పింఛన్ల పంపిణీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్థానిక 37వ వార్డుపరిధిలో గల ఇందిరానగర్-1 కమ్యూనిటీహాల్‌లో ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు హాజరయ్యారు. ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్లు రెట్టింపు చేసినందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్ర పటా నికి పాలాభిషేకం చేశారు. వృద్దులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఫెన్షన్‌లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు నిండుమనసుతో ఆయన్ని ఆశీర్వదించి రాబోయే ఎన్నికలలో టీడీపీని గెలి పించాలని కోరారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకముందే గిరిజన స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని గిరిజన సంఘ రాష్ట్రప్రధాన కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోపాడేరు ఐటిడిఎ కేంద్రంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. గడచిన 12రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు కనీసం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర విభజనకు ముందు 1495 పోస్టులు మంజూరు అయినప్పటికీ భర్తీ చేయడంలో చంద్రబాబుప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగన్న పడల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలకంఠం, జిల్లా అధ్యక్షులు సూర్యనారాయణ, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సింహాచలం గిరిజన ఉద్యోగుల సంఘం మారజీ అధ్యక్షుడు కుడుముల కాంతారావు, సీఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మల్కాపురం పారిశ్రామిక ప్రాంతం 45వ వార్డు చిం తల తోవలో జనసేన జెం డా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ స్థానిక నేతలు, జనసైనికులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు - న్యూస్‌లీడర్, మల్కాపురం

బాల్యవివాహాన్ని అడ్డుకున్న సీఆర్‌పీఎఫ్



ఫిర్యాదు స్వీకరిస్తున్న సీఐ అప్పలనాయుడు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మైనర్‌బాలికకు వివాహం చేస్తున్నారన్న సమాచారం అందుకున్న సీఆర్‌ఫిఎఫ్ చైల్డ్‌లైన్ సిబ్బంది బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు. చినవాల్తేరు రెల్లివీధి మరిడమ్మ ఆలయంలో బుధవారం వివాహం చేయడానికి సర్వం సిద్ధం చేసుకున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, జిల్లా కలెక్టర్ కె భాస్కర్‌తోపాటు 1098 ఛైల్డ్‌లైన్ కు అపరిచిత వ్యక్తుల ద్వారా సమాచారం అందిందన్నారు. సీఆర్‌ఫిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం, 1098 చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ డేవిడ్‌రాజు, మూడవ పట్టణ పోలీస్ సీఐ ఆర్ అప్పలనాయుడుల దృష్టికి తీసుకొచ్చారు. ఈవిషయంలో తక్షణమే స్పందిస్తూ వరుడి తల్లిదండ్రులైన సోమాదుల మల్లేశ్వరరావు, సోమాదుల శైలజ, సింగంపల్లి వెంకటరావు, కనకమహాలక్ష్మిను స్టేషన్‌కు రప్పించారు. అబ్బాయికి 23 ఏళ్లు, అమ్మాయికి 16 ఏళ్లు అని నిర్ధారణ చేసుకున్నాక వివాహం రద్దుచేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు చేపట్టవలసివస్తుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వివాహం రద్దు చేస్తున్నట్టు ఇరువురు అంగీకారపత్రాన్ని రాసి సీఐకు అందచేశారు. ఈ సందర్భంగా సీఐ అప్పలనాయుడు మాట్లాడుతూ బాల్యవివాహాలు నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అర్బన్ -2 సూపర్‌వైజర్ ఆర్ రాజ్యలక్ష్మి, సీఆర్‌ఫిఎఫ్ ప్రధాన కార్యదర్శి జివి కుమార్, పాల్గొన్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న అమర్‌నాథ్

గాజువాక, న్యూస్‌లీడర్: గుడివాడ గుర్నాథరావు మోమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్ మంగళవారం పంపిణీ చేశారు. వైసిపి నేత గుడివాడ అమర్‌నాథ్ గుడివాడ అప్పన్నకాలనీ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సయితం అద్భుతాలు సాధించగల ప్రతిభావంతులన్నారు. అయితే సౌకర్యాలు కల్పన, మంచి విద్యాబోధన దోహదపడ్తాయన్నారు. పేద విద్యార్థులకు సహకరించాలన్న ఉద్దేశ్యంతో తమ సంస్థ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫారాలను అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టి. సురేష్, గుడివాడ అప్పల రామ్మూర్తి, ఈటి శ్యామలరావు, సతీష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సిఐ రామారావు

గాజువాక, న్యూస్‌లీడర్: సాధరణ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పోలిం గ్ కేంద్రాలను పోలీసులు పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహిం చేందుకున్న అవకాశాలను, సున్నిత ప్రాంతాల్లో తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ముందుగా తెలుసుకొనే క్రమంలో భాగంగా మంగళవారం 59, 60వ వార్డుల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తుంగ్లాం, చినగంట్యాడ ప్రభుత్వ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రాల్లో బూత్‌లు ఏర్పాటు, పోలింగ్ నిర్వాహణ శాంతిభద్రతల కల్పన అం శాలను సీఐ కోరాడ రామారావు ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు.

దర్జాగా కబ్జా..!

అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డులో ఆక్రమణలు పట్టించుకోని అధికారులు






విశాఖపట్నం,న్యూస్‌లీడర్: నగరంలోని అక్కయ్యపాలెం 80అడుగుల రోడ్డు ఎన్‌టీ స్కూల్‌కు వెళ్లే మార్గంలో ఐదు అడుగుల రోడ్డు కబ్జాకు గురవుతోంది. దీనికి సంబంధించి కోర్టులో కేసు ఉన్నా, ఆదేశాలు బేకాతరు చేస్తూ నిర్మాణా నికి ప్రయత్నిస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా జీవీఎంసీ అధికారులు పట్టించు కోవడం లేదని వాపోతున్నారు. గతంలో ఇదే ప్రాం తంలో టేక్‌చెట్లు నరికివేసి వాటికి టింబర్ డిపోలకు తరలించారని స్థానికంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఇక్కడ ఇష్టానుసారంగా వ్యవహరిస్తునారని, ప్రస్తుతం అక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నట్టు సమాచారం. జీవీఎంసీ అధికారులు కూడా ఫిర్యాదులు పట్టించుకోవ డం లేదని, ఇంత జరుగుతున్నా చూసిచూడనట్టు వ్యవహరి స్తు న్నారని అంటున్నారు. ఇక్కడ ప్రజలు నానా అవస్థలు పడుతు న్నారని, రోడ్డు ఆక్రమణకు గురికాకుండా చూడాలని, జీవీఎంసీ అధికారులు దృష్టిసారించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రోడ్డు పొడవునా నెలకొన్న ఆక్రమణలను తొలగించేలా ఈ మేరకు జీవీఎంసీ ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బాక్సింగ్‌లో సత్తా చాటిన సాయిఎస్టీసీ




విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఫెడరేషన్‌కప్ నేషనల్‌బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో సాయి ఎస్టీసీ బాలబాలికలు సత్తాచాటి పతకాలు సాధించారు. ఏపీ జట్టుగా పాల్గొన్నవీరంతా ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. కాంచీపురంలో ఫిబ్రవరి మూడవతేదీ వరకు ఈపోటీలు నిర్వహించారని సాయిఎస్టీసీ ఇన్‌ఛార్జ్ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. బాలికల్లో హీనాకౌషర్, సాబా తబస్సుమ్, రేష్మా, వైష్ణవి, మానసవేణి, మెహర్నుషా, సానియా నిఖత్, భవ్యశ్రీ, స్వప్న, కృష్ణవేణి ఆయా వెయిట్‌కేటగిరిల్లో స్వర్ణాలు అందుకున్నారు. వైష్ణవి, గంగోత్రి రజత పతకాలు, పావనిశిరీష, సాయి దివ్య, కాంస్యాలతో సరిపెట్టుకున్నారు. బాలురలో రోహిత్, లక్ష్మణ్, స్వర్ణాలు అందుకోగా, వినయ్, దిలీప్‌కుమార్, బాలగణేష్, చరణ్‌తేజ్, మూర్తి, రామ్ మిధేన్ కాంస్య పతకాలు అందుకున్నారు.

బీజేపీ సభకు స్పందన కరవు



శ్రీకాకుళం,న్యూస్‌లీడర్ : గౌతు లచ్చన్న సొంత గడ్డపై ప్రజలు బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. బీజేపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన పలాస సభకు ప్రజల నుంచి కనీస స్పందన కరవైందని చెప్పారు. ఏపీకి నమ్మించి తీవ్రంగా ద్రోహం చేసిన బీజేపీ పట్ల ప్రజలకు ఎంత ద్వేషం ఉందో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా మరియు ఇతర నేతలకు ఈ ఘటనతోనైనా అర్థం అవ్వాలని తేల్చి చెప్పారు. కల్లబొల్లి కబుర్లతో కాలం వెల్లబుచ్చుకుంటే ఏపీ ప్రజలు చూస్తూ ఊరుకో రని అన్నారు. కేవలం పలాసలోనే కాదు యావత్ ఆంధ్ర ప్రదే శ్‌లో ఇదే పరిస్థితి ఉందని విశ్లేషించారు. ఉద్యోగు ల పట్ల వారి మనోభావాల పట్ల జగన్ కు చిన్న చూపే అన్న విషయం మరోసారి రుజువైందని తెలిపారు.

నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



గోవిందరాజులతో మాట్లాడుతున్న నరసింగరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కర్నవానిపాలెం స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని గ్రామపెద్దలు, నిర్వాసితులతో కలసి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు సిహెచ్‌నరసింగరావు వీఎస్పీ సెష్పల్ డిప్యూట కలెక్టర్ గోవిందరాజులకు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30ఏళ్లుగా ఇళ్లస్థలాలు కేటాయించకపోవడం వల్ల నిర్వాసితులు చాలా బాధలు పడుతున్నారన్నారు. గాజువాక సర్వేనెంబర్ 54లో 8.18 ఎకరాల స్థలాన్ని నిర్వాసితులకు కేటాయించాలని స్టీల్‌సీఎండీకి లేఖ రాసినట్టు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించి స్టీల్ యాజమాన్యం త్వరలోనే నిర్వాసితులకు స్థలాలపంపిణీ చేస్తామని చెప్పారన్నారు. ఎస్‌డిసిని కలిసిన వారిలో సీపీఎం నాయకులు కన్నారావు, గ్రామపెద్దలు, బాలసూరి, ప్రసాద్ పలువురు మహిళలు పాల్గొన్నారు.

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశర ఋతువు మాఘ మాసం శుక్ల పక్షం

విదియ పూర్తి ధనిష్ఠ ప. 9-09 వరకు వర్జ్యం సా. 5-14 నుండి 7-03 వరకు దు.ము: ప. 11-44 నుండి 12-35 వరకు రా.కా.మ. 12-07 నుండి 1-40 వరకు

ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం

దిగ్విజయమైన ప్రజాస్వామ్య దేశంగా, ఫెడరల్ విధానంలో ఎటువంటి పొరపచ్చాలు లేకుండా రాష్ట్రాలు.. కేంద్రం అనే రెండు అంచెల విధానం ఇన్నాళ్లూ నడుస్తూ వచ్చింది. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తే చాలా దారుణంగా వుంది. అసలు భవిష్యత్ లో రాబోయే ఎన్నికల ఫలితాలు ఇప్పటి మాదిరిగానే వుంటే, అసలు ఫెడరల్ సిస్టమ్ నే ప్రమాదంలో పడేలా కనిపిస్తోంది.వెస్ట్ బెంగాల్‌లో విచారణలో వున్న వివిధ కేసులకు సంబంధించి పత్రాలు మాయమైన నేపథ్యంలో నగర కమిషనర్ ను విచారించాలని సిబిఐ అధికారులు ఆయన కార్యాలయానికి చేరారు. ఇది ఈ సాయంత్రం పొద్దు పోయాయక జరిగింది. దాంతో అలా వచ్చిన అధికారులు అయిదుగురిని పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. అంతే కాదు, వారు అలా రావడం కమిషనర్‌ను విచారించాలనుకోవడం వెస్ట్ బెంగాల్ ను అతలాకుతలం చేయడమే అంటూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శిస్తున్నారు. నిరసనకు దిగడానికి రెడీ అవుతున్నారు. భాజపా ప్రభుత్వం కక్షసాధించడానికి దిగుతోందని, అందులో భాగమే ఈ సిబిఐ విచారణ అని మమతం ఆరోపణ.వాస్తవానికి శారదా చిట్స్ కుంభకోణం ఈనాటిది కాదు, ఈ ప్రభుత్వం లోనిది కాదు. ఏళ్లకాలం కిందటిది. అది ఎప్పటి నుంచో రావణకాష్టంలా రగులుతూనే వుంది. ఆ కుంభకోణంతో తృణమూల్ కాంగ్రెస్ నేతలకు సంబంధాలు వున్నాయని ఆరోపణలు వున్నాయి. అవి కూడా కొత్తవికాదు. జమానా కాలం నాటివి.దీనిమీద విచారణ జరపకూడదని అనడం, సంబంధిత అధికారులను సిబిఐ ప్రశ్నించకూడదు అనడం అంటే రాజ్యాంగ సంక్షోభం తప్ప వేరుకాదు. ఇలాంటి పరిస్థితుల్లో కోర్టులే దిక్కు. కానీ దురదృష్టవశాత్తూ కోర్టులు, న్యాయమూర్తులు, నియామకాలు కూడా ఇటీవల వివాదాలు రేకెత్తిస్తున్నాయి.రోడ్డెక్కుతున్నాయి. ఇప్పుడు ఏమవుతుందన్న ప్రశ్న అలావుంచితే, రేపు ఎన్నికల అనంతరం మళ్లీ కేంద్ధంలో మోడీ రాష్ట్రాల్లో ఇదే మారిగా ప్రభుత్వాలు వస్తే పరిస్థితి ఏమిటి? చంద్రబాబు, కేసిఆర్, మమత, కేజ్రీవాల్ లాంటి వాళ్లు సరిహద్దులు గీసి, కేంద్రాన్ని రాకూడదు అంటే పరిస్థితి ఏమిటి? మా ఆదాయపన్ను మాది, మా జీఎస్టీ మాది, మీరు వసూలు చేసి మాకివ్వడం ఏమిటి? మేమే వసూలు చేసుకుంటాం. కావాలంటే మీ వాటా మేమే ఇస్తాం అంటే పరిస్థితి ఏమిటి?భవిష్యత్‌లో రాష్ట్రంలో జగన్, కేంద్రంలో కాంగ్రెస్ వచ్చింది అనుకుందాం. అప్పుడు తన కేసులు విచారించడానికి వీలులేదని జగన్ సిబిఐను అడ్డుకుంటే తేదేపా ఇప్పటి వాదన మీదే నిలిచి, జగన్‌కు మద్దతు ఇస్తుందా? లేక అప్పుడు నాలుక మడతేస్తుందా? సోవియట్ యూనియన్ మాదిరిగా రాష్ట్రాలు దేనికి అది పాలించుకోవడమేనా? బలమైన రాష్ట్రాలు బలంగా, బలహీన, వెనుకబడిన రాష్ట్రాలు బలహీనంగా వుండిపోవడమేనా? దేశ భద్రతను చూసేదెవరు? ఏ విధంగా? పరిస్థితులు పయనిస్తున్న దారిని చూస్తుంటే, తలుచుకుంటేనే ఆందోళనగా వుంది. కేంద్రంలో రాష్ట్రంలో ఒకే ఒప్పదం వున్న ప్రభుత్వాలు వస్తే సమస్యలేదు. ఎవరు ఎలా తిన్నా, ఎలా పోయినా, కనీసం దేశం ఉమ్మడిగా వుంటుంది. అలాకాకుండా భిన్నమైన ప్రభుత్వాలు వస్తేనే.. ఆ ఆలోచనే ఆందోళన కలిగించేలా వుంది.

ఓటరన్న తీర్పు మారదంటే మారదు...!!



ఇదివరకులా అయిదేళ్ళకు ఎన్నికలు అయితే నెల ముందు హడావుడి ప్రారంభం కావడం, ఆ తరువాత పోలింగుకు ముందు వరకూ ఓటరు మనసు మార్చే పనులు చేయడం ఇపుడు లేదు. ఎందుకంటే స్మార్ట్ ఫోన్ చేతిలో వుంది. అంటే ప్రపంచంతో ప్రతి ఓటరూ అనుసంధానం అయినట్లే. వారికి అన్ని విషయాలు ఎవరూ చెప్పకుండానే తెలిసిపోతున్నాయి. దాంతో వారు తమ తీర్పును చాలా ముందుగానే రెడీ చేసిపెట్టుకుంటున్నారు. గతంలో ఎన్నికలకు ముందు రోజు వరకూ రిపేర్లు చేసుకునే అవకాశం రాజకీయ పార్టీలకు ఉండేది. ఎక్కడైన తమకు బలహీనంగా ఉన్నట్లు అనిపించినా, లేక ఓటమి పాలు అవుతామని అనుమానాలు ఉన్నా వెంటనే రిపేర్లు చేసిపెట్టుకునే వారు. దాంతో ఓటమి గెలుపుగా మారేది ఇదంతా చివరి నిముషం ప్రయత్నాలు అంటారు. అయితే గత కొన్ని ఎన్నికలను గమనిస్తే ఆ రిపేర్లు ఇప్పటి ఓటరు ముందు ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లవనిపిస్తోంది. ఓటరుకు ఎవరూ కొత్తగా పాఠాలు నేర్పాల్సిన అవసరం కూడా లేదనిపిస్తోంది. వారు మనసులో ఓ నిర్ణయానికి వస్తే దాన్ని అమలుచేసేందుకు రెడీ అయిపోతున్నారు. అలాంటి తీర్పుని ఏ విధంగానూ అడ్డుకునే అవకాశాలు కూడా లేవనిపిస్తోంది. ఇక ఎన్నికలు అనగానే తాయిలాలు ఇవ్వడం, వరాల జల్లు కురిపించడం అనవాయితీగా జరుగుతూ వస్తోంది. ఇది నిన్నటిది, నేటిదీ కాదు, ఎప్పటి నుంచో వస్తోంది. కానీ ఇప్పటి స్మార్ట్ ఓటర్లు మాత్రం వాటిని ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అవన్నీ పక్కన పెట్టి అసలు కథ ఏంటో తమకు తెలుసు అంటున్నారు. అంటే ఓ ప్రభుత్వం గురించి ఎప్పటికపుడు అంచనా వేసుకునే అవగాహన పెరగడంతో పాటు, తాము ఏ ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసే ట్రెండ్ ఇపుడు నడుస్తోందని అర్ధమవుతోంది. ఈ కారణంగానే దేశంలో బడా నాయకులు వచ్చి ఎన్నికల వేళ భారీ ప్రసంగాలు చేసినా కూడా అక్కడ ఓటరు తాను అనుకున్న ఫలితాన్నే రాజకీయ పార్టీల నుదుట రాసేస్తున్నాడు. ఇటీవల జరిగిన ఉత్తరాది ఎన్నికల్లో ఎన్ని జిమ్మిక్కులు చేసిన ఫలితాలను ఎవరూ మార్చలేకపోయారు. అయిదేళ్ళు తాము అనుకున్నట్లుగా పాలన చేసి చివరి నిముషంలో బెల్లం ముక్క నోట్లో పెట్టి పోలింగ్ దాక నడిపించి ఓట్లు వేయించుకునే రోజులు ఇపుడు దాదాపుగా లేవనే అంటున్నారు. ఇంకా చెప్పాలంటే భారతీయ ఓటరు ఎపుడూ తెలివైన వాడే. ఎమర్జెన్సీ రోజుల్లోనే ఏ పార్టీని ఎన్నుకోవాలో తెలిసిన భారతీయ ఓటరు స్మార్ట్ యుగంలో తనకు నచ్చిన పాలకున్ని కూర్చోబెట్టుకునే తెలివిడి లేకుండా ఉంటాడా. ఇంకా చెప్పాలంటే రాజకీయ నాయకుల కంటే కూడా ఎక్కువ మేధస్సు ఇప్పటి ఓటర్లకు ఉంది. వారి వద్ద అన్ని రకాల గణాంకాలు కూడా ఉన్నాయి. ఎవరు వచ్చి ఏం చేశారు, ఎవరి వల్ల అభివృద్ధి జరిగింది. ఎవరి వల్ల రేపటి రోజున జరుగుతుంది ఇవన్నీ ఓటరుకు తెలిసినంతగా ఎవరికీ తెలియవంటే అతిశయోక్తి కాదేమో. అయినా సరే ఓటరు తాను మౌన మునిలాగానే ఉంటాడు. ఆ మౌనం నుంచే అతి పెద్ద విస్ఫోటనాన్ని సృష్టిస్తాడు. దాన్ని తట్టుకోగల శక్తియుక్తులు ఉన్న వారే రేపటి ఎన్ని కల్లో నిలబడగలరు. అందువల్ల భారతీయ ఓటరుని తక్కువ అంచనా వేయడం ఈరోజుల్లో కుదరని పని. ఎవరు అలా చేసిన తగిన మూల్యం చెల్లించుకోవా ల్సిందే. ఇక మరో రెండు నెలల్లో ఏపీతో సహా దేశం లోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. దాంతో, కేంద్రం లోని నరేంద్రమోడీ సర్కార్, ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం కూడా చేతికి ఎముక లేనట్లుగా వరాల జల్లును కురిపిస్తున్నాయి. ఏం అడిగినా లేదనకుండా, కాదనకుండా ఇచ్చేస్తున్నాయి. బడ్జెట్‌తో సంబం ధంలేదు, నిధుల విషయంలో అంతకంటే పట్టింపు లేదు, ఇక, తమ విధానాలు, నినాదాలు సైతం పూర్తిగా తోసిరాజని ప్రజలే దేవుళ్లని మొక్కుతున్నారు. ఆ విధంగా పుట్టుకొచ్చిందే నరేంద్రమోడీ గారి రైతుల ప్రేమ. ఎకరానికి ఆరు వేల రూపాయలు ఎటా ఇస్తామంటూ ప్రధాని నిండు సభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో చెప్పగలుగుతున్నారంటే దానికి కారణం ఎన్నికలు కడు సమీపంలో ఉండడమే. అదే విధంగా, మధ్యతరగతి వర్గాలకు ఈ మధ్యంతర బడ్జెట్‌లో ఆదాయపు పన్నును అయిదు లక్షల పరిమితికి పెంచుతూ మేలు చేసి చూపించారు. దాంతో, ఆ వర్గాలు కూడా తమ వైపు వచ్చేస్తాయని ధీమా ప్రదర్శిస్తున్నారు. అదే విధంగా ఇంతకు ముందే అగ్రవర్ణాలకు గేలం వేసేందుకు పది శాతం రిజర్వేషన్లు ప్రకటించినా మరిన్ని తాయిలాలు మూటకట్టుకుని వచ్చినా అవన్నీ ఎన్నికల గారడీ తప్ప మరేం కావన్నది సగటు ఓటరుకు ఎరుకే. ఇక, చంద్రబాబు సైతం ఇదే తీరున తన ప్రభుత్వం పేదలకు ఎంతో చేస్తోందని గొప్పలు చెప్పుకుంటోంది. సామాజిక పింఛన్ల రెట్టింపు పెరుగుదల, రైతులకు భరోసాగా రేపో మాపో రానున్న అన్నదాత సుఖీభవ పథకం, కాపులకు ఈబీసీలో అయిదు శాతం కోటా వంటివి బాబు అమ్ముల పొదిలో అస్త్రాలు, బీసీలకు కులానికో కార్పోరేషన్ కూడా అంది వచ్చిన ఆయుధమే అవుతోంది. ఇలా వీరు వారన్న తేడా లేకుండా అన్ని వర్గాలను ఆకట్టుకోవడానికి బాబు తయారైపోతున్నారు. డ్వాక్రా, రైతుల కు సంబంధించి రుణమాఫీ ఊసే లేని బాబు ఇపుడు మాత్రం వారి మద్దతు కోసం అన్ని రకాలైన హామీలను ఇస్తున్నారు. అప్పనంగా పథకాలను కూడా ప్రవేశపెడుతున్నారు. ఇదంతా బాగానే ఉంది కానీ, ఇంతకీ ఈ వర్గాలన్నీ అటు మోడీ, ఇటు బాబుల మోలీని నమ్ముతారా అన్నదే ఇక్కడ ప్రశ్న. నిజానికి ఎన్నికల ముందర ప్రకటించిన ఏ పథకాలకూ పెద్దగా విలువ ఉండదు. జనం కూడా వాటిని పట్టించుకోరు, అప్పట్లో అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ప్రవేశపెడుతూ రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రకటిస్తే అధికారంలో ఉన్న విజయభాస్కరరెడ్డి ప్రభుత్వం తామే ఆ పథకాన్ని కిలో రూపాయి తొంబయి పైసలకు అమలుచేస్తూ ముందుకొచ్చింది. కానీ, చివరికి ప్రజలు నమ్మింది మాత్రం అన్న నందమూరినే. అంటే ఎన్నికల వేళ ఓటరు ఎంత నిక్కచ్చిగా ఉంటాడన్నది ఇక్కడ ఓ ఉదాహరణ మాత్రమే. ఇక, చాలా ప్రజా తీర్పులను, ఎన్నికలను పరిశీలించినపుడు ఓ విషయం మనకు అర్ధమవుతుంది.

> **"ఎక్కడైన తమకు బలహీనంగా ఉన్నట్లు అనిపించినా, లేక ఓటమి పాలు అవుతామని అనుమానాలు ఉన్నా వెంటనే రిపేర్లు చేసిపెట్టుకునే వారు. దాంతో ఓటమి గెలుపుగా మారేది ఇదంతా చివరి నిముషం ప్రయత్నాలు అంటారు. అయితే గత కొన్ని ఎన్నికలను గమనిస్తే ఆ రిపేర్లు ఇప్పటి ఓటరు ముందు ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లవనిపిస్తోంది. ఓటరుకు ఎవరూ కొత్తగా పాఠాలు నేర్పాల్సిన అవసరం కూడా లేదనిపిస్తోంది. వారు మనసులో ఓ నిర్ణయానికి వస్తే దాన్ని అమలుచేసేందుకు రెడీ అయిపోతున్నారు. అలాంటి తీర్పుని ఏ విధంగానూ అడ్డుకునే అవకాశాలు కూడా లేవనిపిస్తోంది. ఇక ఎన్నికలు అనగానే తాయిలాలు ఇవ్వడం, వరాల జల్లు కురిపించడం అనవాయితీగా జరుగుతూ వస్తోంది. ఇది నిన్నటిది, నేటిదీ కాదు, ఎప్పటి నుంచో వస్తోంది. కానీ ఇప్పటి స్మార్ట్ ఓటర్లు మాత్రం వాటిని ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అవన్నీ పక్కన పెట్టి అసలు కథ ఏంటో తమకు తెలుసు అంటున్నారు. అంటే ఓ ప్రభుత్వం గురించి ఎప్పటికపుడు అంచనా వేసుకునే అవగాహన పెరగడంతో పాటు, తాము ఏ ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసే ట్రెండ్ ఇపుడు నడుస్తోందని అర్ధమవుతోంది."**



మామగారికి ద్రోహం చేసింది ఏ అల్లుడు?

మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు తన కుమారుడు హితేష్ చెంచురామ్‌తో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్‌ను కలవడం సహజంగానే కలకలం రేపింది. దీంతో తెలుగుదేశం పార్టీ ఏపీలో మరింతగా దెబ్బతింటోందన్న భావనకు ఆస్కారం ఇచ్చింది. గత ముప్ఫైఏళ్లలో ఓటమి ఎరుగని నేతగా ఉన్న దగ్గుబాటి అన్ని పరిస్థితులు గమనించి జగన్‌ను కలిసి ఉంటారని అంతా అనుకుంటున్నారు. అందులోను దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు పెద్దల్లుడు కావడం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోడల్లుడు కావడం, కేంద్ర మాజీమంత్రి, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పురందేశ్వరి భర్తకావడం వంటి కారణాలతో దగ్గుబాటికి విశేష ప్రాధాన్యం ఉంది. అందుకే చంద్రబాబు కూడా వెంటనే రియాక్ట్ అయ్యారు.దగ్గుబాటి అనేక పార్టీలు మార్చారని, ఎన్‌టీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేలా చేశారని ఆయన వ్యాఖ్యానించారని లీక్ ఇచ్చారు. ఆ తర్వాత కొందరు టీడీపీ నేతలు దగ్గుబాటిపై ఇవే విమర్శలు నేరుగానే చేశారు. బహుశా తర్వాత రోజులలో దగ్గుబాటి వీటికి బదులు చెబుతారేమో. అయితే దగ్గుబాటి రాజకీయంగా ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. చంద్రబాబు చేతిలో మోసానికి గురయ్యారు. మొదట 1995లో చంద్రబాబు ట్రాప్‌లో పడి మామ ఎన్‌టీఆర్‌కు వ్యతిరేకంగా వ్యవహరించినా, ఆ తర్వాత జరిగిన మోసాన్ని, అవమానాన్ని గుర్తించి వెంటనే మళ్లీ ఎన్‌టీఆర్ పక్షానికి వచ్చేశారు.కాని అప్పటికే చంద్రబాబు అధికారంలోకి వెళ్లడం, ఎన్‌టీఆర్ పదవీచ్యుతుడై బాధాతప్త హృదయుడై, అవమానభారంతో ఇంటికే మిగలడం, ఆ తర్వాత తనువు చాలించడం జరిగాయి. 1982లో ఎన్‌టీఆర్ పార్టీపెట్టినపుడు దగ్గుబాటి ఆయన వెంటే ఉన్నారు. అప్పుడు చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ ఐ ఎమ్మెల్యేగా, రాష్ట్రమంత్రిగా ఉండి... అవసరమైతే మామపై కూడా పోటీచేస్తానని సవాల్ చేశారు. ఆ తర్వాత ఓడిపోయారు. ఆ వెంటనే తెలివిగా మామ పంచన చేరగలిగారు. అంతేకాక మామకు ప్రధాన సలహాదారుగా మారి కర్షకపరిషత్ చైర్మన్ అయ్యారు.పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యారు. ఆ క్రమంలో దగ్గుబాటి కొంతకాలం మంత్రిగా ఉండి, తదుపరి ఎంపీ అయ్యారు. చంద్రబాబు, దగ్గుబాటి రెండువర్గాలు నడిపేవారు. అయితే ఎత్తు, జిత్తులలో చంద్రబాబుదే పైచేయి అని చెప్పక తప్పదు. 1993 తర్వాత ఎన్‌టీఆర్ వ్యక్తిగత కారణాల వల్ల లక్ష్మీపార్వతిని వివాహం చేసుకోవడంతో కుటుంబ రాజకీయాలు బజారుకు వచ్చాయి. ఎన్‌టీఆర్ పదవి, ఆస్తి లక్ష్మీపార్వతికి దక్కుతాయేమోనన్న దుగ్ధ కుటుంబ సభ్యులలో ఏర్పడింది. దాంతో కుటుంబ సభ్యులు ఎన్‌టీఆర్‌కు దూరం అయ్యారు. చంద్రబాబు తెలివిగా హరికృష్ణతో తిరుగుబాటు చేయించారు. ఆ తర్వాత కాలంలో హరికృష్ణ కూడా చంద్రబాబుతో విభేదించి సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. అది వేరే చరిత్ర. ఏది ఏమైనా ఎన్‌టీఆర్‌ను పదవి నుంచి దించడానికి, ఆయన ప్రతిష్ట పోవడానికి చంద్రబాబు, దగ్గుబాటి ఇద్దరూ కారకులే. కాకపోతే దగ్గుబాటి వెంటనే తాను తప్పు చేశానని ప్రకటించి ఎన్‌టీఆర్ పక్షానికి వచ్చారు. అదే చంద్రబాబు మాత్రం ఎన్‌టీఆర్‌పై పలు వ్యక్తిగత విమర్శలు చేసినట్లు అప్పటి పత్రికలలో వార్తలు వచ్చాయి.ఎన్‌టీఆర్ అవసరం ఇప్పుడు లేదని, విలువలు లేవని, సినిమా వాళ్ల రాజకీయాలకు కాలం చెల్లిందని ఇలా పలు విమర్శలు చేశారు. ఎన్‌టీఆర్ అయితే చంద్రబాబును తీవ్ర దుర్భాషలతో ఒక వీడియో కూడా విడుదల చేశారు. ఆ తర్వాత ఎన్నికల వరకు జీవించి ఉంటే ఏమయ్యేదో కాని... ఎన్‌టీఆర్ 1996లో మరణించడంతో చంద్రబాబు ఆధిపత్యానికి అడ్డులేకుండా పోయింది. ఆ తర్వాత కాలంలో దగ్గుబాటిని కూడా తిరిగి టీడీపీలోకి తీసుకువెళ్లడానికి కొందరు ప్రయత్నించారు. అందుకు దగ్గుబాటి సిద్ధం అయ్యారు.కాని చంద్రబాబు అంగీకరించలేదు. దాంతో ఆయన కొంతకాలం ఆర్ఎస్ఎస్ యాక్టివిటీలో ఉండేవారు. 2004 నాటికి ఆనాటి కాంగ్రెస్ ముఖ్యనేత వైఎస్ రాజశేఖరరెడ్డితో సంప్రదింపులు జరిపి తన సతీమణి పురందేశ్వరితో సహా కాంగ్రెస్‌లో చేరి సంచలనం సృష్టించారు. పురందేశ్వరి లోక్‌సభకు ఎన్నికైతే, దగ్గుబాటి అసెంబ్లీకి గెలిచారు. 2014 నాటి పరిణామాలలో వెంకటేశ్వ రావు రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించగా, పురందేశ్వరి బీజేపీలో చేరి రాజంపేట నుంచి పోటీచేసి ఓడిపోయారు.అప్పుడు బీజేపీ, టీడీపీ మిత్రపక్షాలు. ఆ తరుణంలో ఆమెకు విజయవాడ, ఒంగోలు, నర సరావుపేట వంటి లోక్‌సభ సీట్లలో ఏది దక్కకుండా ఓడిపోయే రాజంపేట ఇచ్చేలా చేయడంలో చంద్రబాబు సఫలం అయ్యారని అంటారు. ఆ రకంగా రెండు కుటుబాల మధ్య రాజకీయ విభేదాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు దగ్గుబాటి కుమారుడు హితేష్ రాజకీయ ప్రవేశానికి ఒక ప్లాట్‌పాం అవ సరం అయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ తప్ప మరొక పార్టీ ఏపీలో ప్రత్యా మ్నాయంగా లేని నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని దగ్గుబాటి హైద రాబాద్‌లో జగన్‌ను కలవడమే కాకుండా ఆయన పాదయాత్ర తీరును, ప్రజా సమస్యలపై స్పందిస్తున్న వైనం మొదలైన అంశాలపై మెచ్చుకు న్నారు.సహజంగానే తెలుగుదేశంకు ఇది ఇష్టం ఉండదు. పైగా వారికి ఒక సెంటిమెంట్ ఏర్పడి ఉండవచ్చు. 2004లో దగ్గుబాటి దంపతులు కాంగ్రెస్‌లో చేరితే ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.. ఇప్పుడు కూడా అదే వాతావరణం ఉందా అన్న భావన ప్రజలలో కలుగుతుందన్నది వారి భయం కావచ్చు. నిజమే రాజకీయాలలో ఎవరి అవకాశాలు వారు వెదుక్కుంటారు. చంద్రబాబు ఇంతకాలం ఎన్ని అవకాశాలు వెదుక్కోలేదు. ఆయన జతకట్టని పార్టీలు ఏమి ఉన్నాయి. కనుక దగ్గుబాటి పార్టీలు మార్చేవాడని చంద్రబాబు విమర్శించడంలో అర్థంలేదు. . తను ఏమిచేసినా పర్వాలేదు.. ఎదుటివారు చేస్తే మాత్రం తప్పుపట్టాలన్న ధోరణి ఆయనది. మరి అది ఎల్లకాలం చెల్లుతుందా? అంటే వచ్చే ఎన్నికలలో అది తేలిపోతుందని అనుకోవాలి. 1996, 1998లలో వామపక్షాలతో కలిసి చంద్రబాబు లోక్‌సభ ఎన్నికలలో పోటీచేశారు. అప్పుడు చంద్రబాబు బీజేపీని మసీదులు కూల్చే పార్టీ అని విమర్శించేవారు. ఆ తర్వాత 1998లో వామపక్షాల వారితో మాట మాత్రం చెప్పకుండా బీజేపీకి మద్దతు ఇచ్చారు.తదనంతర కాలంలో కమ్యూనిజం ఎక్కడ ఉంది... అంతా టూరిజమే అని అనేవారు. బీజేపీ వల్ల 1999లో మళ్లీ అధికారంలోకి రాగలిగారు. 2004లో ఓటమి చెందారు. అనంతరం బీజేపీతో కలిసి తప్పు చేశానని, జీవితంలో ఇక ఆ తప్పు చేయనని చెప్పే వారు. 2009 ఎన్నికల సమయానికి టీఆర్ఎస్ డిమాండ్‌కు తలొగ్గి ఏపీ విభజనకు అనుకూలంగా లేఖ ఇచ్చి టీఆర్ఎస్‌తోను, వామపక్షాలతో కలిసి పొత్తు పెట్టుకుని పోటీచేసి ఓడిపోయారు. తదుపరి కాలంలో విభజన సమయంలో రెండుకళ్ల సిద్ధాంతమని ఏవేవో ప్రచారం చేసేవారు.కాంగ్రెస్‌ను బండ బూతులు తిట్టేవారు. సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఇటలీ మాఫియా మాదిరి చీల్చి ఆంధ్రుల పొట్టకొట్టిందని తిట్టిపోసేవారు. 2014నాటికి మళ్లీ మోడీని ప్రసన్నం చేసుకుని బీజేపీ పంచనచేరి అధికారం అందుకోగలిగారు. కారణం ఏమైనా 2018 మధ్యనాటికి మళ్లీ బీజేపీతో విడిపోయి మోడీని దూషించడం ఆరంభించారు. ఆ క్రమంలో రాహుల్ గాంధీని ఆకట్టుకుని కాంగ్రెస్‌తో జతకట్టారు. అయినా తెలంగాణలో ఓడిపోవడంతో ఇప్పుడు ఏపీలో కొత్త డ్రామాగా కాంగ్రెస్‌తో పొత్తులేదని అంటున్నారు.ఢిల్లీలో మాత్రం రాహుల్‌తో స్నేహం ఉంటుందని అంటున్నారు. అందువల్ల తన రాజకీయ అవసరం కోసం వ్యక్తిగా దగ్గుబాటి ఊసరవెల్లిగా ఉన్నారా?

శ్రీనివాస్





దిన ఫలాలు

బుధవారం -6-2-2019

మేషం: ఆర్ధికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. దూర ప్రాంతాల నుంచి శుభవార్తలు అందుకుంటారు. విందువినోదాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి.

వృషభం: బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వహిస్తారు. సన్నిహితులతో అకారణంగా విభేదాలు ఏర్పడతాయి. అన్ని విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి. ధనలాభం ఉంది.

మిథునం: ఋణ వత్తిడి నుంచి విముక్తి చెందుతారు. సంఘంలో గౌరవం పొందుతారు. రాజకీయ, కళా, పారిశ్రామికరంగాల వారికి సన్మాన యోగం ఉంది.

కర్కాటకం: మిత్రుల నుంచి శుభవార్తలు అందుకుంటారు. ఉద్యోగులు పదోన్నతలు పొందుతారు. కొత్తపనులకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

సింహం: ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. అనుకోని అతిథుల నుంచి శుభ ఆహ్వానాలు అందుకుంటారు. కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు.

కన్య: వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శ్రమకు తగిన ఫలితం కష్టమే. ఆర్ధికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

తుల: బంధువులతో ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విలువైన వస్తువులను సేకరిస్తారు.

వృశ్చికం: ఆర్ధికలావాదేవీలు అనుకూలంగా ఉంటాయి. బంధువులతో ఆనందంగా గడుపుతారు. అనుకోని విధంగా ధన లాభం పొందుతారు. వాహనయత్నాలు ఫలిస్తాయి.

ధనుస్సు: వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. కుటుంబసభ్యులతో కష్టసుఖాలను పంచుకుంటారు. ఉద్యోగులకు స్థానమార్పులు, పదోన్నతలు ఉంటాయి.

మకరం: వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగిపోతాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. సోదరులతో వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు.

కుంభం: ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు. విందువినోదాలలో పాల్గొం టారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.ఆకస్మిక ధనలాభం పొందుతారు.

మీనం: జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. ఆర్ధికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

మహాభారతం

యుద్ధానికి సిద్ధమయిన కర్ణార్జునులు



కర్ణుడు మరణిస్తే యుద్ధం ముగిసినట్టే! మిగిలిన వారి గురించి మనం పెద్దగా పట్టించుకోనవసరం లేదు అన్న శ్రీకృష్ణుని మాటతో గుండె నిండా పగ, ప్రతీకారాన్ని నింపుకున్న అర్జునుడు ఇలా అడిగాడు."ఎక్కడ కర్ణుడు" "అడుగో! అక్కడ" యుద్ధరంగంలో విజృంభిస్తోన్న కర్ణుని చూపించాడు కృష్ణుడు. రథాన్ని అటుగా పోనిచ్చాడు. పాండవేయ సేనలోకి ప్రవేశించింది రథం.ఆ సమయంలో కర్ణుని కుమారుడొకడు ఉత్తమౌజుని చేతిలో మరణించాడు. తన కళ్ళ ముందే జరిగిందది. చూసి తట్టుకోలేకపోయాడు కర్ణుడు. భగ్గున మండిపోయాడు. మరుక్షణంలో పుంఖాను పుంఖాలుగా బాణాలు ప్రయోగించి ఉత్తమౌజుని రథాశ్వాలతో పాటు కేతనాన్ని కూల్చివేసి వీరశంఖాన్ని పూరించాడు. విరథుడు అయిన ఉత్తమౌజుడు కత్తిని చేపట్టి ముందుకురికాడు. అతన్ని అడ్డుకున్నాడు కృపాచార్యుడు. తనని అడ్డుకున్నాడన్న కోపంతో కృపాచార్యుని రథాశ్వాల శీర్షాలను ఖండించాడు ఉత్తమౌజుడు. తర్వాత పరుగున వెళ్ళి శిఖండి రథంలో చోటు చేసుకున్నాడు. వారిద్దర్నీ ఎదిరించసాగాడు కృపాచార్యుడు. నేల మీద నిలబడే యుద్ధం చేయసాగాడు. ఇంతలో అతన్ని ఆదుకునేందుకు వచ్చాడు అశ్వత్థామ. కృపాచార్యుని తన రథంపైకి ఎక్కించుకుని, అక్కణ్నుంచి వేరొక ప్రదేశానికి తరలిపోయాడు.అన్నగారిని చూసి వస్తానన్న అర్జునుడు ఏమయిపోయాడు? యుద్ధరంగంలోకి ఇంకా రాలేదేమి? పరిపరివిధాల ఆలోచనలు చేయసాగాడు భీముడు. తనని గమనించిన రథసారథి విశోకునితో ఇలా అన్నాడు."అన్న ధర్మరాజు క్షేమాన్ని తెలుసుకుని వస్తానన్న తమ్ముడు అర్జునుడు ఇంత వరకు రాలేదంటే...ఏమయి ఉంటుందో? ఆందోళనగా ఉంది""మీరు ఆందోళన చెందనవసరం లేదు వీరవరేణ్యా! అర్జునుడు త్వరలోనే రాగలరిక్కడికి" అన్నాడు విశోకుడు. భీమసేనునికి ధైర్యం చెప్పాడు. అంతలోనే ఆ మూల కౌరవసైన్యం పరుగులు తీస్తూ కనిపించడంతో అటుగా పరిశీలించి చూశాడు విశోకుడు. అర్జునుడు కనిపించాడతనికి. ఆ ఆనందంలో ఇలా అన్నాడతను. "భీమసేనా! అడుగో అర్జునుడు. కపికేతనం అదిగో" చూపించాడు.చూశాడు భీమసేనుడు. కౌరవ సేనని పరుగులు తీయిస్తున్నాడు అర్జునుడు. అతని శరపరంపరకు అడ్డులేకుండాపోతోంది."విశోకా! విజయుని రాక తెలియజేసినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఇందుకు బహుమనంగా నీకు నూరుగురు దాసీ మణులతో పాటు ఇరవై ఉత్తమాశ్వాలు, పద్నాలుగు గ్రామాలు ఇస్తున్నాను. తీసుకో" అన్నాడు భీమసేనుడు.

"కృతజ్ఞుణ్ణి" అన్నాడు విశోకుడు.కనిపించిన చోటల్లా కౌరవసేనను కకావికలు చేస్తోన్న అర్జునుడు, కర్ణుని సమక్షంలోని సైనికుల్ని మాత్రం కదలించలేకపోయాడు. ప్రయత్నించి ప్రయత్నించి అతికష్టమ్మీద వారిని ఓడించాడు. భయంకర శస్త్రాస్త్రాలు ప్రయోగించి పాండవేయ భటుల జయాభినందనలు అందుకున్నాడు. అర్జునుని విజృంభణ గమనించి భీమసేనుడు గొంతెత్తి గర్జించాడు. అది విన్నాడు దుర్యోధనుడు. రగిలిపోయాడు. యోధుల్ని ఇలా హెచ్చరించాడు. "వీరశ్రేష్ఠులారా! భీమసేనుడు మరణిస్తే పాండవపక్షం సర్వం నాశనమయినట్టే! అందుకనే చెబుతున్నాను. ఆలసించక అతన్ని చుట్టిముట్టి సంహరించండి""ఆజ్ఞ" అంటూ చతురంగ సేనల పెను ఘోషలతో భీమసేనుని చుట్టుముట్టారంతా. భీమసేనునికి అవకాశం దొరికినట్టనిపించింది. అంత మంది యోధులు ఒక్కసారిగా ఒక్క దగ్గరగా దొరకడం అదృష్టమనుకున్నాడతను. విజృంభించాడు. వచ్చిపడుతోన్న వివిధాయుధాలను ఛిన్నాభిన్నం చేసి ఆకాశంలో నిలిచి చూస్తోన్న అమరుల అభినందనలు అందుకున్నాడు. దుర్యోధనుడు అది గమనించాడు. శకునితో ఇలా అన్నాడు."మామా! భీమసేనుని ఎదిరించి వెనక్కి మరలించు""తప్పకుండా" అని ముందుకురికాడు శకుని. గుప్పెడు బాణాలు గుప్పించి భీముని బాధించాడు. తట్టుకున్నాడు భీముడు.



జ్యోతినగర్‌లో నూతన పింఛన్ల పంపిణి

ఎన్.ఎ.డీ.,న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 40 వార్డ్ జ్యోతినగర్ లో మంగళవారం వార్డ్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ఎం డి జాకీరుద్దీన్ నేతృత్వములో నూతన పింఛన్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా జీవీఎంసీ జోన్ 4 ఏపీ డీ ఓ చిట్టిబాబు చేతులమీదుగా రెట్టింపైన పింఛన్లను వృద్ధులకు, వికలాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యనిర్వాహక కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు 40 వార్డ్ సీడీఓ వీకే దొర , మరియు సిబ్బంది పాల్గున్నారు.

గౌరీపరమేశ్వరుల ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీతారాం

కశింకోట, న్యూస్‌లీడర్: మండల కేంద్రం కశింకోటలో ఈ నెల 9వ తేదీన జరగనున్న శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవానికి సంబంధించి పోస్టర్‌ను మంగళవారం జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు జనసేనపార్టీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉత్తాడ రామరాజు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పెంటకోట రాము, వేగి గోపీ, వేగి రామకోటేశ్వరరావు, వేగి వెంకటరావు, దాడి నాగరాజు పాల్గొన్నారు.

మా పాపకు మాటలు వచ్చేయంటే చంద్రబాబు దయే

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని సుందరయ్యపేట నిన్న జరిగిన పసుపు కుంకుమల కార్యక్రమంలో కిల్లాడ రాజేశ్వరి అనే ఓ తల్లి తన ఆనంద భాష్పాలతో ఈ రోజు నా కూతురు కిల్లాడ మధుచందన (5) మాట్లాడుతుందంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దయవలనే అని అన్నారు. నేను కోరిన వెంటనే మా సర్పంచ్ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ వద్దకు తీసుకెళ్లి తొమ్మిది లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ట్రిట్‌మెంట్‌కు ముందుగానే తీసుకురావడమే కాకుండా సర్జరీ జరిపించడంతో ఈ రోజు మా పాప మాట్లాడుతుందని ఆనందం వ్యక్తం చేసి తాము జీవితాంతం తెలుగుదేశంపార్టీకి రుణపడి ఉంటామన్నారు.



మాట్లాడుతున్న మధుచందన

అనంతరం ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ నియోజ కవర్గంలోనే మాటలు రాని పిల్లలు 46మంది ఉన్నారని, అందులో 29మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదుకున్నారని, మిగిలిన వారికి కూడా ఈ వైద్యం చేయించి ఆందరినీ ఆదుకుంటామన్నారు. ఇలాంటి ఇబ్బందులతో ఎవరు ఉన్నా పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, నేరుగా తనను సంప్రదించవచ్చునని అన్నారు. అనంతరం గ్రామస్తులు, సర్పంచ్ రేఖా అమ్మాజీ, రమణమూర్తులు సన్మానం చేశారు.

ఆర్టీసీ సమ్మెకు అఖిలపక్షం మద్దతు



అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఆర్టీసీ జేఏసీ తలపెట్టబోయే నిరవధిక సమ్మెకు వైఎస్సార్ సీపీ యువజన అధ్యక్షుడు జాజుల రమేష్, గైపూరి రాజు, ఆకుల సంతోష్, బుద్ద లహరి, జనసేనపార్టీ నుంచి మళ్ల శ్రీను, అప్పికొండ గణేష్, శ్రీకాంత్, సీపీఐ భద్రం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ బిక్కుబాబు, డీఎన్ మూర్తి, బీవీఎస్ నారాయణ, ఏవీబీ నాయుడు, కార్మికులు పాల్గొన్నారు.

సీట్ బెల్ట్ పెట్టే డ్రైవర్లకు పోలీసుల అభినందనలు



అచ్చుతాపురం, న్యూస్ లీడర్: ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ భద్రత పాటించి సురక్షితముగా గమ్యం చేరాలని ఇంటి వద్ద ఎదురు చూసే వారికి క్షేమంగా కనిపించాలని స్థానిక ఎస్సై తారకేశ్వర రావు కోరారు జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం మం డల కేంద్రంలో అవగాహన ర్యాలీ జరిగింది పోలీస్ స్టేషన్ నుంచి జెడ్పి పాఠశాల వరకు వాహనాల సోదరులతో కలిసి పోలీసులు రాలి నిర్వహిం చారు ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ పెట్టుకుని ప్రయాణం చేసేవారికి హెల్మెంట్ వినియోగించుకునే వారికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు తల్లిదండ్రులు పిల్లలపై ప్రేమతో ద్విచక్ర వాహనాలు అప్పగిస్తు న్నారు వేగంగా డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాల బారిన పడి తల్లిదం డ్రులకు కడుపుకోత మిగుల్చు తున్నారు అని అన్నారు. పిల్లలకు బైకులు ఇచ్చి గారాబుము చేయవద్దని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చెరకు రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి



సహాయ కేన్ కమిషనర్‌ను కలిసిన అఖిలపక్షాలు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: రైతుకు వరం ఇచ్చినట్లే లాక్కుట్లు ఉందని అఖిల పక్షాల నాయకులు సహాయ కేక్ కమిషనర్‌ను నిలదీ శారు. మంగళవారం గాంధీనగరంలో గల షుగర్ కేన్ కార్యాలయం లో సహాయ కమిషనర్ సత్యనారాయణను కలిశారు. తుమ్మపాల వీవీరమణ కోపరేటివ్ షుగర్స్‌కి చెరకు సరఫరా చేసిన రైతులకు మూడు రోజులంటూ నెలలు గడిచినా రైతులకు చెల్లింపులు చేయకపోవడమేమిటని, అలాగే క్లీనింగ్ అంటూ ఫ్యాక్టరీ నిలిపివేసి ఆరు రోజులు గడుస్తున్నా దీనిపై ఇప్పటికి స్పష్టత ఇవ్వకపోవడం రైతులను ఎంతో ఆందోళన కలిగిస్తుందని అఖిల పక్షాల నాయకులు వైఎస్సార్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు జాజుల రమేష్, లహరి, ప్రజారాజకీయవేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు, సీపీఐ నాయకులు వైఎన్ భద్రం, కోరిబిల్లి శంకర్రావు తదితరులు గానుగాటపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని , రైతుల బకాయిలు చెల్లించాలన్నారు.

48 వార్డ్‌లో రావాలి జగన్ కావాలి జగన్



మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం 48 వార్డులో పరిధిలోగల రామకృష్ణాపురం పాత పెట్రోల్ బంక్ లో వార్డు అధ్యక్షులు జి వి ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర వైయస్ఆర్ సీపీ మళ్ళా విజయప్రసాద్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కి చంద్రబాబు నాయుడు అధికారంలో రాకముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదు అన్నారు ఇంటింటికి ఉద్యోగం నిరుద్యోగభృతి డ్వాక్రా రుణాలు రుణమాఫీ వంటి హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు రానున్న రాజ్యం జగన అన్న రాజ్యం అన్నారు వైసిపి అధికారంలోకి వస్తే తన మన భేదం లేకుండా అందరికీ నవరత్నాలు పథకాలు అందేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి వార్డు అధ్యక్షులు పిలక రామ్మోహన్ రెడ్డి గుండపు నాగేశ్వర్ రావు పుర్రి సురేష్ యాదవ్ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ పిల్ల కన్నబాబు శరగడం పత్ని రావు మళ్ళా ధనాలత కొల్లి నూక రెడ్డి పిల్ల అనంత్ కోరాడ రవి మరియు పార్టీ కార్యకర్తలు అధిక శాతంలో మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓంటరిగానే పోటీ

పార్టీ కన్వీనర్ ఐఆర్ గంగాధర్



మాట్లాడుతున్న ఐఆర్ గంగాధర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఏపీలో కాంగ్రెస్‌పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ ఐఆర్ గంగాధర్ తెలిపారు. మంగళవారం ఉద యం అనకాపల్లి కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలలో పోటీచేసే ఆశావాహులు ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు విశాఖపట్నం సిటీ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో దరఖాస్తులు దాఖలు చేయాలని గంగాధర్ తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీ చేయు వ్యక్తులు పైతేదీలలో ఉదయం 10గంటలకు నుం చి సాయంత్రం ఐదుగంటల మధ్య దరఖాస్తులు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి తుట్టా రమణ, మొగలపల్లి సుబ్బారావు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెలుగుల బాబూరావు, ఎగ్గాడ భాస్కరరావు, కశింకోట మం డల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లపురెడ్డి కోటేశ్వ రరావు, ఒమ్మి రమణ, డీసీసీ కార్యదర్శి కత్తెర శ్రీధర్, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఎందుర్తి గౌరీ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కోన ప్రభాకర్, గౌరీపట్నపు గున్నబాబు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న రామానాయుడు

మాడుగుల, న్యూస్‌లీడర్: కేజేపురం దబ్బ గుంట మార్గంలో తుఫాన్‌లో పడిపోయిన కల్వర్టు నిర్మా ణానికి మాడుగుల నియోజ కవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు మంగళవారం ఉదయం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ జ్వరాలబారిన పడి తీవ్ర అనారోగ్యం పాలైన కేజేపురం గ్రామానికి చెందిన రేగాడ పరదేశి నాయుడుకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి రూ.20వేల చెక్కును గవిరెడ్డి రామానాయు డు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మహిళా అధ్యక్షు రాలు కర్రి నాగమణి, నీటి సంఘం అధ్యక్షుడు ఆడారి బాబ్జి, మండల పరిషత్ పాఠశాల ఛైర్మన్ ఆడారి సన్యాసిరావు, ఆడారి శ్రీనివాసరావు, రాపేటి జోగినాయుడు, ఆడారి బలరాం, రేగాడ రామారావు, మద్దాల మహాలక్ష్మి, కొయిలాడ కొండతల్లి, వేగి జగ్గారావు పాల్గొన్నారు.

6న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మారణ దినోత్సవం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్ట ణంలో శ్రీకన్యకాపరమేశ్వరి దేవాల యంలో ఈ నెల 6వ తేదీన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మారణ దినోత్సవం నిర్వహిస్తున్న దేవస్థానం అధ్యక్షులు తాటికొండ వెంకటరమణ మూర్తి (బాబ్జీ) ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు నగర సంకీర్తనతో ప్రారంభమై మధ్యాహ్నం 12.30 నారాయణ సేవ వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు తోడపెద్దు సేవా కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. రాత్రి 7.30 గంటలకు 102 వెండి ప్రమిదలతో జ్యోతుల ఆరాధన జరుగునని తెలిపారు.

విశాఖజిల్లా యాదవ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా భానుమూర్తి



భానుమూర్తి యాదవ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: విశాఖజిల్లా యాదవ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా అనకాపల్లి పట్టణానికి చెందిన బోయన భానుమూర్తి యాదవ్‌ని విశాఖ జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన రామారావు ఆదేశాల మేరకు విశాఖజిల్లా యాదవ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు వియ్యపు భూలోకనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్టా చిన్ని యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కరక సోమునాయుడు, జిల్లా ప్రచార కార్యదర్శి పల్లా రాజుబాబు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భానుమూర్తి యాదవ్ మాట్లాడు తూ యాదవ్ సంఘం సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి రామయాదవ్, పట్టణ నాయకులు భరణికాన రాము, మండల నాయకులు బోర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచుల ఆనందమే టీడీపీ ధ్యేయం

గీత కార్మికుల చెక్కుల పంపిణీ సభలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్





అచ్చుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతాపురం మండల.సెజ్ నిర్వాసితులు దిబ్బపాలెం గ్రామంలో పసుపు కుంకుమ మహిళా చెక్కుల పంపిణీ సంబరాలు గీత కార్మికులకు చెక్కులు పంపిణీ సోమవారం సాయంత్రం జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఎమ్మెల్యే పంచకర్ల పసుపు కుంకుమ సభను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రన్న వరం సంక్షేమ సంబరం ఆడపడుచులను అభిమానంతో ఆదరించి వారి కళ్లలో నిజమైన ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని ఎమ్మెల్యే పంచకర్ల భరోసా పలికారు. రాష్ట్ర విభజనతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు .కార్యక్రమంలో లాలం బాస్కర రావు ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ మాజీ తాజా సర్పంచ్ భవానీ రామదాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ ధూళి రంగనాయకులు ఏపిఎమ్ పద్మ తెదేపా నాయకులు కర్రీ వెంకట రమణ కూని శెట్టి రమణ తెదేపా కార్యకర్తలుపాల్గొన్నారు

56వ రోజుకు చేరిన దీక్షలు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి మండలం టి.వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నంబరు 67, 68లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్‌తో జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం నాటికి 56వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ అనేక రకాల ఉద్యమాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, ఉత్తాడ రామరాజు, దాడి బుజ్జి, మళ్ల రాజా, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, పాము పైడిరాజు, కోరుకొండ జగదీష్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు, ఉరుకూటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.


కొండయ్యపాలెంలో తాటాకు ఇల్లు దగ్ధం



దగ్ధమైన అప్పలనాయుడు తాటాకు ఇల్లు

మాడుగుల, న్యూస్‌లీడర్: మండలంలోని పోతనపూడి పంచాయతీ కొండయ్యపాలెంలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కుడుముల అప్పలనాయుడుకు చెందిన తాటాకు ఇల్లు పూర్తి కాలిబూడిదైంది. ఇంట్లో ఉన్న వంట సామగ్రి, ధాన్యం, ట్రాక్టర్ స్పేర్‌పార్టులు, దుప్పట్లు, మంచాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మాడుగుల అగ్నిమాపక అధికారి ఐఎస్ఎన్ ఆధ్వర్యంలో మంటలను అదుపు చేశారు. మంగళవారం ఉదయం అగ్నిబాధితుడు అప్పలనాయుడును మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు ఐదువేల రూపాయలు విరాళం అందించి గోకులం షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అగ్ని బాధితుడు అప్పలనాయుడిని బీజేపీ కిషాన్‌మోర్చ అధ్యక్షుడు ధర్మిశెట్టి నారాయణరావు, పరామర్శించి ఈ విషయాన్ని తహశీల్దార్ లోకవరపు రామారావు దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందించే ఏర్పాటు చేస్తామని చెప్పారు.

క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం



డాక్టర్ రామ్మోహన్‌రావును సత్కరిస్తున్న దృశ్యం


అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్.యస్.యస్ ఆధ్వర్యంలో ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేన్సర్‌కు గల లక్షణాలు మరియు రాకుండా జాగ్రత్తలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా॥ కె. రామ్‌మోహనరావు గారు మాట్లాడుతూ కేన్సర్ లక్షణాలు మరియు జాగ్రత్తలు గురించి వివరిస్తూ, కేన్సర్‌లో 200 రకాల కేన్సర్‌లు ఉన్నాయని , కేన్సర్ నివారణకు మూడు దశల్లో చికిత్స చేయవచ్చునని 1వ దశ సర్జరీయని, 2వ దశ రేడియేషన్ థెరపీ, 3వ దశ కీమోథెరపీ వలన కేన్సర్‌ను నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ గారు మాట్లాడుతూ కేన్సర్ రావడానికి గల ప్రధాన కారణాలు 33 శాతం పొగాకు అని, మద్యం సేవించడం వలన మరియు ప్లాస్టిక్ వాడకం వలన కేన్సర్ వస్తుం దని ఈ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, పొగాకు, మద్యా నికి దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సి.హెచ్. యస్. నాగప్రసాద్ మాట్లాడుతూ కేన్సర్ వల్ల ఎంతమంది చనిపోతు న్నారో, కేన్సర్‌ను ఎంతమంది జయిం చారో ఉదాహరణలు చెబుతూ అమెరి కాలో లక్షకు 200 మంది, ఫ్రాన్స్‌లో 300 మంది, అలాగే యు.కె.లో 250 మం ది, ఇండియాలో 40 మంది చనిపో తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా॥ కె.యస్. ఈశ్వరరావు గారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లలో ఉన్న ఆహార పదార్థాలను తినడం వలన ప్లాస్టిక్‌లో ఉన్న రసాయనాలు కలవడం వలన కూడా కేన్సర్ వస్తుందని ఈ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషే ధించాలని ఆయన తెలియజేశారు. ఎన్.యస్. యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. కిరణ్‌కుమార్, అసిస్టెంట్ ప్రో గ్రామ్ ఆఫీసర్ యన్. రామ్‌కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ఎ.ఓ శ్రీ పి. శ్రీనివాస్ మరియు 70 మంది ఎన్.యస్.యస్. వలంటీర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ

అనకాపల్లి, న్యూస్‌లీడర్: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పనా మిషన్ (సీడప్)లో భాగంగా ధీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం ద్వారా నిరుద్యోగ యువకులకు ఏఆర్‌సీ, గ్యాస్, టిగ్, పైప్, వెల్డర్ ట్రేడ్‌లలో ఉచిత శిక్షణ కల్పించుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఐటిఐ పాసైన 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఆసక్తి గల నిరుద్యోగ యువకులకు ఈ నెల 4వ తేదీన శ్రీటెక్నాలజీస్ శిక్షణ కేంద్రం, అనకాపల్లి, కరూర్ వైశ్య బ్యాంక్ మేడపైన, గాంధీ మార్కెట్ వద్ద ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9059756522 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

23వ వార్డులో పింఛన్లు పంపిణీ



పింఛన్లను అందిస్తున్న మురళీ

అనకాపల్లి, న్యూస్ లీడర్: పట్టణం లోని 23 వార్డులో కొత్త పింఛను లబ్ధిదారులందరికి వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళీ చేతులమీదుగా మంగళ వారం అందించారు. ఈ సందర్భంగా పింఛన్ లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు పింఛను మంజూరు చేసి తమను పెద్దకొడుకులా చంద్రబాబునా యుడు, చిన్నకొడుకులా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారా యణరుణం తప్పకుండా తీర్చుకుంటామని, ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని సంతోషంగా అబ్ధిదా రులందరు అన్నారు.

చెరకు కటింగ్ ఆర్డర్లు అందక రైతుల ఆందోళన



మాడుగుల, న్యూస్‌లీడర్: కేజే పురం చెరకు కాటా ద్వారా ప్రతిరోజు 140టన్నులు గోవాడ సుగర్ ఫ్యా క్టరీ చెరకు సరఫరా చేయవలసి ఉండగా కేవలం 115 టన్నులు చెరకు మాత్రమే సరఫరా అవుతుందని కేజేపు రానికి చెందిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకు నాలుగు లారీల ద్వారా చెరకు ఫ్యాక్టరీకి వెళ్లవలసి ఉండగా మూడు లారీలతో మాత్రమే చెరకు వెళ్తుందని, దీని కారణంగా చెరకు ఎండలో ఉండి పోయి, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు, పలుకుబడి ఉన్న వ్యక్తులకు కటింగ్ ఆర్డర్లు ఇసున్నారని, నిరుపేదలైన రైతులకు కటింగ్ ఆర్డర్లు ఇవ్వడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోనాం రిజర్వాయర్‌లోను, తారక రామా రిజర్వాయర్‌లోను నీరులేని కారణంగా చెరకు పూర్తిగా ఎండిపోయి ఇబ్బందులు పడుతున్న రైతులకు ఫ్యాక్టరీ యాజమాన్యం ఈ విధంగా చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. ఈ పరిస్థితి గమనించి రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని వారు కోరుతున్నారు. కార్యక్రమంలో రైతులు రాపేటి దేము ళ్లు, మద్దాల ప్రసాద్, ఆడారి ఈశ్వరరావు, మళ్ల అప్పారావు, పొలిమేర జగ్గన్న, సూరిశెట్టి నర్సింహమూర్తి పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్


గిరిజనులు అభివద్ధి టీడీపీతోనే సాధ్యం

సీతంపేట న్యూస్‌లీడర్. గిరిజనులు అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యం అని పాలకొండ నియోజక వర్గ ఇన్‌చార్జి యన్.జయకృష్ణ అన్నారు. సీతంపేట మండలం గోఈది పసుపు,కుంకుమ చెక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గిరిజను లు కు అండగా నిలిచారు అని 50 ఏళ్లకే పెన్షన్, గిరికళ్యాణ పథకం అమలు చేస్తున్న ఘనత ఆయన కేసాద్యం అనితెలిపారు. ఈకార్య క్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

పార్వతీపురం వైసీపీలో వర్గపోరు

జమ్మాన,అలజంగి వర్గాలుగా చీలిక





కురుపాం, న్యూస్‌లీడర్ : పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి తీసుకున్న కీలక నిర్ణయం పార్వతీపురం నియోజకవర్గంలో వైసీపీ అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఎస్సీ సామాజికవర్గానికి రిజర్వు అయిన ఈ నియోజ కవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అభ్యర్ధిగా జమ్మాన ప్రసన్నకుమార్ పోటీ చేశారు. ఆయన టీడీపీ అభ్యర్థి బొబ్బిలి చిరంజీవులు పై కేవలం 6వేల 3వందల ఓట్ల తేడాతో ఓటమి సవిచూశారు. అంతకు ముందు ఎన్నికల్లో చిరంజీవులు కాంగ్రెస్ అభ్యర్ధి సవరపు జయమణి ఓడిపోవడంతో సానుభూ తి, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఇటు ఉపాధ్యా యులు అటు ఉద్యోగులతో సాన్నిహిత్యం ఆయన విజయానికి దోహదప డింది. ఓటమిని పొందినప్పటికీ నాటినుండి పార్టీ సమన్వయ కర్తగా పట్టణ గ్రామీణ ప్రాంతాలు కలగలిపి పర్యటిస్తూ పార్టీకార్యక్రమాలను ప్రజలకు చేరు వ చేస్తూ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. అయితే జిల్లాకు చెందిన మాజీమంత్రి బొత్స సత్యన్నారాయణ కాంగ్రెస్‌ను వీడి వైకాపా జెండా పట్టుకోవడంతో ఆయన మద్దతుదారుడు నియోజకవర్గం నుండి గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటీచేసి ఓడి పోయిన అలజంగి జోగారావు పార్టీలో చేరారు. పార్టీలో క్రమేణా బొత్సకు ప్రాముఖ్యం పెరగడం, అధినేత జగన్మోహనరె డ్డికి అత్యంత చేరు వకా వడంతో జమ్మాన ప్రసన్నకుమార్‌కు కష్టాలు మొదల య్యాయి. మాజీ మంత్రి, శ్రీకాకుళం జిల్లా స్థా ని క సంస్థల ఎమ్మె ల్సీ శత్రుచర్ల విజయ రామ రా జు కుటుంబంతో బొత్సకు ఉన్న సాన్నిహి త్యం వలన పక్క నియో జకవర్గం కురుపాంనకు చెందిన వైకాపాలో కొనసాగుతున్న ఆయన సోదరుని కుమారుడు పరీక్షిత్ రాజుకు అరకుపార్ల మెం టు స్థాయి పార్టీబాధ్య తలను అప్పగించడం జరిగింది. అప్పట్లో పరీక్షిత్ రాజు సతీమణి కురుపాం వైకాపా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి టీడీపీలోకి జారుకుంటారన్న అనుమానంతో ఆయ నకు పార్టీలో కీలక బాధ్యతలను కట్టబెట్టారని ప్రచారం జరిగింది. పరీక్షిత్ రాజు, బొత్సల సమిష్టి కృషితో పార్వతీపురం నియోజకవర్గం పార్టీ సమన్వ యకర్త బాధ్యతల నుండి జమ్మానను తప్పించి అలజంగి జోగారావును అధినేత జగన్మోహనరెడ్డి నియమించడంతోనే పార్టీలో అలజడి మొదల యిం ది. బొత్స, చిన్న శ్రీను, పరీక్షిత్రాజ్‌ల మద్దతు, పార్టీ పత్రిక ప్రతినిధుల సహకారం టికెట్ తనకే దక్కుతుందన్న ధీమాతో అలజంగి ఉన్నారు. వాస్తవరాజకీయ పరిస్థి తిని అన్వయించకుండా టికెట్ కేటాయిస్తే ప్రజలు మద్దతు ఎన్నికల్లో లభిస్తుందా అన్నది అధినేత నిర్ణయం పైనే ఉందని పలువురు పేర్కొంటున్నారు.

25న విశాఖకు కాంగ్రెస్ భరోసా యాత్ర



సమావేశంలో మాట్లాడుతూ ఏఐసీసీ కార్యదర్శి క్రిష్టోఫర్ తిలక్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఈ నెల 25న నగరానికి కాంగ్రెస్ భరోసా యాత్ర వస్తుంది అని ఏఐసీసీ కార్యదర్శి క్రిష్టోఫర్ తిలక్ అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర అధ్యక్షుడు బెహరా భాస్కరరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా, రైల్వే జోన్ వంటి అంశాలతో కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలని చెప్పారు. అనుబంధ సంస్థలన్నీ కూడా తప్పనిసరిగా పాల్గొని భరోసా యాత్రను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా 7వ తేదీ నుండి 9 తేదీ వరకు నగర కాంగ్రెస్ కార్యాలయంలో శాసనసభ, లోక్ సభలకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో మనందరం సమష్టిగా పనిచేసి బలోపేతం చేయాలని చెప్పారు. అధినాయకుడు రాహుల్‌గాంధీ ఎవరితో పొత్తుపెట్టుకున్నా, పెట్టుకోకపోయినా ఆయన ఆదేశాల మేరకు మనందరం కూడా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే గౌరవం ఏ పార్టీలో ఉన్నా కూడా దక్కదని అన్నారు. కార్యక్రమంలో లీగల్‌సెల్ చైర్మన్ వజ్జపర్తి శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గం బాధ్యులు జగ్గుపల్లి అప్పలరాజు, గుత్తుల శ్రీను, గాజువాక ఇన్‌చార్జి మంత్రి రాజశేఖర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివకుమార్, అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేష్, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు దొండా రాంబాబు, రుత్తల శ్రీరాంమూర్తి, పరుసూరి భాస్కరరావు, పి సతీష్‌వర్మ, గుడివాడ అమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

4 గ్రామాలకు స్వజలధార

శృంగవరపుకోట,న్యూస్‌లీడర్: మండలంలోని నాలుగు గ్రామాలకు స్వజల ధార పథకం మంజూరైనట్లు రక్షిత మంచినీటి పథకం ఏఈఈ సత్యకిషోర్ తెలిపారు. మండలంలోని చినఖండేపల్లి, దొర్లపాలెం, కృష్ణాపురం, మూలబొడ్డవరలకు పదివేల లీటర్ల కెపాసిటీ గల తాగునీటి పథకాలు మంజూరైనట్లు తెలిపారు. టెండర్లు పూర్తయ్యాయని, రెండు రోజుల్లో పనులు ప్రారంబిస్తారని, గ్రామపంచాయితీ పదిశాతం భరిఇచగా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 45శాతం చెప్పున నిధులు ఇస్తున్నట్లు స్పష్టం చేసారు. ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు, అవసరమైన పైపులైను విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా : తప్పిన ప్రమాదం

మెంటాడ,న్యూస్ లీడర్: మండలంలోని వరి చేనును తరలిస్తున్న ట్రాక్టర్ పై ట్రక్కు బోల్తా పడటంతో ప్రమాదం తప్పింది. గ్రామానికి చెందిన రైతు పొలంలోని కుప్పవేసి ఉంచిన వరి చేనును ట్రాక్టర్‌తో గ్రామానికి దగ్గరలో ఉన్న కల్లానికి తరలిస్తుండగా రోడ్డు ఎక్కించే సమంలో ట్రాక్టర్‌పై కూలీలు ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ

సాలూరు,న్యూస్‌లీడర్ : రహదారి భద్రత వారోత్సవాల సంఏధర్భంగా సాలూరు సిఐ సయ్యద్ ఇలియాస్ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన ర్యాలీ సాలూరులో నిర్వహించారు.స్థానిక సత్యసాయి జూనియర్ కళాశాల నుంచి మెయిన్‌రోడ్డు, జైపూర్ రోడ్డు మీదుగా ర్యాలీ జరిపారు. వేగంగా వాహనాలు నడపొద్దని, శిరస్త్రాణం ధరించాలని, ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వెళ్లకూడదంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. పట్టణ ఎస్సై, శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్సై గణేష్,పలువురు విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పసుపు కుంకుమ చెక్కులు పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న సరగడ అప్పారావు

భీమిలి, న్యూస్‌లీడర్: చిప్పాడ పంచాయతీ కార్యాలయంలో పింఛన్లు, పసుపు-కుంకుమ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు, పంచాయతీ సర్పంచ్ గుడివాడ సూరమ్మ, అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన



బాలల చట్టాలపై అవగాహన కల్పిస్తున్న టిటిసీ విద్యార్థులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత క్రమంగా బాలల హక్కులు పరిరక్షించేందుకు ప్రవేశపెట్టిన చట్టాలు పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని టిటిసీ విద్యార్థులు పిలుపు నిచ్చారు. మండలంలో గల అక్కయ్యవలస ప్రాథమికోన్నత పాఠశాలలో వంశధార ఉపాధ్యాయ శిక్షణ సంస్థ విద్యార్థులు సరస్వతి, భవాని, షర్మిల, శ్రావణిలు కిశోరు వికాసంలో భాగంగా అక్కయ్యవలస, కొత్తపేట తదితర అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు, 1098 కాల్ సెంటర్ అవశ్యకత, చట్టాలు హక్కులు గూర్చి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రభావతి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ చెక్కులు అందజేత

వేపాడ,న్యూస్‌లీడర్: వేపాడ మండలంలో 3వ రోజున ఆకుల సీతంపేట,జగ్గయ్యపేట, సోంపురం,గుడివాడ, కరకవలస, చామలాపల్లి, డిఆర్.పేట, పాటూరు ,ఓబలయ్యపాలెం, రామస్వామిపేట,పికె.ఆర్.పురం, కొండగంగుబూడి గ్రామాలలో జరిగిన సమావేశాల్లో డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ చెక్కులు పంపిణీ వృద్దులకు,ఒంటరి మహిళలకు ,వితంతువులకు , దివ్యంగులకు పాతపింఛన్లుతో పాటు ,కొత్తగా మంజూరైనపింఛన్లులను కూడా ఎంపి పి.దాసరి లక్ష్మీ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.ఎ. ఎన్.వి.చైన్లు పంచాయితీ విస్తర్ణాధికారి కర్రి ధర్మారావు, మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్.తాతారావు, గుమ్మడి భారతి, మాజీ సర్పంచ్‌లు మంచిన అప్పలసూరి, వంటాకు శ్రీను,సిరికి సూర్యనారాయణ, కుంచి భారతి, మురిపిండి గంగరాజు,ఉమాశంకర్, ప్రతిభాలక్రిష్ణ, జగ్గుబాబు, చల్లా వెంకటరావు, పంచాయితీ కార్యదర్శులు,విఆర్‌ఓలు పాల్గొన్నారు.

వందేళ్ల ఉత్సవాలలో పాల్గొనడం నాఅదృష్టం

సినీ నటుడు తనికెళ్ల భరణి

విజయనగరం,న్యూస్ లీడర్ : వందేళ్ల నుంచి అద్భుతమైన సంగీత, సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించడం, శత వసంతాల వేడుకకు తానూ ఒక ముఖ్య అతిథిగా రావడం పూర్వజన్మ సుకృతమని ప్రముఖ సినీ నటుడు, రచయిత, దర్శకులు తనికెళ్ల భరణి అన్నారు. ఎందరో మహానుభావులు నడయాడిన మహా పుణ్యస్థలికి రావడం జీవితంలో మరిచిపోలేని అనుభూతని చెప్పారు. మహారాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల శత వసంతాల వేడుక రెండో రోజు 'సంగీతం-భావి తరాల ప్రయోజనం' అనే అంశంపై సాహితీవేత్తలు, ప్రముఖ విద్వాంసులు, రచయితలతో సాంస్కృతిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగీతం కోసం ఎంతోమంది జీవితాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. విజయనగరం ప్రేక్షకులు సంగీతాన్ని ఆస్వాదించే స్థాయిలో ఉన్నారని తెలిపారు. పాశ్చాత్య సంగీతం ఉద్రేకపూరితమైనదని, కర్ణాటక సంగీతం శాంతపరిచేదని తెలిపారు. అన్నమయ్య, త్యాగరాజు వంటి వారు భక్తితో కృతులు గానం చేశారని చెప్పారు. ఆదిభట్ల నడయాడిన ఈ నగరంలో గురుశిష్యుల పరంపర అనుబంధం కొనసాగుతూ ఉందన్నారు. ప్రముఖ రచయిత, విమర్శకులు గొల్లపూడి మారుతీరావు సంగీతం, సాహిత్యం ఎన్నటికీ చెదిరిపోని అంశాలన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమం నిర్వహించిన, అభివృద్ధి దక్షత ఉన్న కలెక్టర్ హరిజవహర్‌లాల్‌ను అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల శత వసంతాల వేడుకను తన హయాంలో నిర్వహించడం గొప్ప అదృష్టమని చెప్పారు. పీవీఎస్ శేషయ్యశాస్త్రి, కొమండూరి శేషాద్రి, వి.కమలాకరరావు, లలితన్నపురావు, మండపాక శారద, ద్వారం విజయలక్ష్మి, అనురాధ పరశురాం పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి : మంత్రి సుజయ్



బొబ్బిలి, న్యూస్‌లీడర్ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంటే ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు అన్నారు. బొబ్బిలి పట్టణంలోని మల్లంపేటలో జరిగిన పింఛన్ల పంపిణీ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులకు పసుపు-కంకుమ కింద రూ.10 వేలు చొప్పున మూడు విడతల్లో జమచేయడం జరుగుతుందన్నారు. దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. ఆయా విమర్శలకు సరైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని రాజకీయ పక్షాలకు చెందిన నేతలు అధికారంలోకి వస్తే ఏవేవో చేస్తామని చెబుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టితో వాటిని ముందే అమలు చేస్తున్నారన్నారు. ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ పోలవరం ప్రాజెక్టు పనులు 65 శాతం పైగా పూర్తి చేయగలిగారన్నారు. రాజధాని నిర్మాణానికి భూములను సేకరించి నిర్మించడం సాధారణమైన విషయం కాదన్నారు. ఎన్నడూ జరగని సంక్షేమం తెదేపా హయాంలో జరిగిందన్నారు. ఇవన్నీ ప్రజలు తెలుసుకుని చంద్రబాబుకు సంపూర్ణ మద్దతు ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక కమిషన్ సభ్యులు తూముల భాస్కరరావు, పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లి, ఉపాధ్యక్షులు రమేష్‌నాయుడు, కమిషనరు హనుమంతు శంకరరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై ముందస్తు చర్యలు

ఐటీడీఏ పీఓ లక్ష్మీశ



సమావేశంలో మాట్లాడుతున్న పీఓ లక్ష్మీశ

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : రానున్న వేసవిలో ఎటువంటి తాగునీటి సమస్య లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఐ. టి. డి. ఏ.. ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్. లక్ష్మీశ అన్నారు. తన ఛాంబర్ లో ఆర్‌డబ్ల్యూఎస్ డివిజనల్ పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ అన్ని గ్రామాలకు వెళ్లి బోర్లు, బావులు పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటె తగు చర్యలు చేపట్టాలని సూచించారు. మరా మత్తు కు గురైన బోరుబావులు కు సంబంధించి మొత్తం వివరాలు సంబంధిత ఏంపీడీఓలకు నివేదిక అందజేయాలని, దాని పై ఆయా మండల వాటర్ శానిటేషన్ కమిటీ సభ్యులు ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ ఆర్‌డబ్ల్యూఎస్. ఏఈ లు ఆ నివేదిక పరిశీలన చేసి 48గంటల్లలో చర్యలు చేపడతారన్నారు. అలాగే హెల్ప్ లైన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుపుతూ, ఈ హెల్ప్ లైన్ ద్వారా వచ్చిన బోర్ల రిపేర్ల పిర్యాదులు ను రెండు రోజులలో పరిస్కరించాలని తెలిపారు. ఈ సమావేశం లో పార్వతీపురం డివిజనల్ పంచాయితీ అధికారి, పార్వతీపురం, సాలూరు, కురు పాం, గుమ్మలక్ష్మీపురం ఆర్ డబ్ల్యూఎస్, డి. ఈ లు, ఏ ఈ లు హాజరయ్యారు..

ఆర్టీసీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆర్టీసీ కార్మికులకు తక్షణమే ఫిట్‌మెంట్ 50శాతం ఇవ్వాలని, ఆర్టీసిని పరిరక్షించాలని, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం తదితర డిమాండ్లతో ఈ నెల 6వ తేదీ నుండి జరుగుతున్న సమ్మెకు సిఐటి యు గ్రేటర్ విశాఖనగర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిఐటి యు నగర అధ్యక్షులు ఆర్కేఎస్వీకుమార్ తెలిపారు. ఆర్టీసి కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత అనేక నెలలుగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించడం లేదన్నారు. ఆర్టీసి నష్టాలపేరు చెప్పి కార్మికుల జీతభత్యాల్లో కోత విధిస్తామనడం అన్యాయని తెలిపారు. ఆర్టీసి నష్టాలకు ప్రభుత్వవిధానాలే కారణం తప్ప కార్మికులు కాదన్నారు. ప్రభుత్వ అక్రమ రవాణాను అరికడితే కోట్లాది రూపాయలు ఆర్టీసికి ఆదాయం వస్తుందని, అనుమతిలేని రూట్లలో ప్రైవేట్‌బస్సులు విపరీతంగా తిరుగుతున్నాయన్నారు. ఇవన్నీ అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులవేనన్నారు. ఆర్టీసిని వ్యాపార దృష్టితో కాకుండా ప్రజల సంక్షేమ కోణంలో చూడాలని, ఆర్టీసి వలన విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు, పాత్రికేయులు, ఎన్‌జివోస్ వంటి ఎంతో మందికి రాయితీలతో ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందన్నారు. మారుమూల గ్రామాలకు, గిరిజన ప్రాంతాలకు ఆర్టీసి రవాణా సౌకర్యం కల్పిస్తుందని, దీనివలన ప్రజలకు మెరుగైన, సురక్షితమైన రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు. ఆర్టీసికి ఇస్తున్న డీజిల్‌పై ట్యాక్స్ తగ్గించినట్లు అయితే వేలాదికోట్ల రూపాయలు మిగులు తాయన్నారు. ప్రజలకు ఎంతగానో సేవలందిస్తోన్న ఆర్టీసిని రక్షించుకో వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, ప్రజలదన్నారు. ఆర్టీసీ అభివృద్ధికి అహర్నిశులు పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరిం చాలని, లేని పక్షంలో ఫిబ్రవరి 6 నుండి ఆర్టీసీ జేఏసీ తలపెట్టిన సమ్మెలో కార్మికులకు అండగా ప్రజల్ని కూడా భాగస్వాములను చేస్తామని హెచ్చరించారు.

రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వార్షిక సదస్సు



చెక్కు అందజేస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-3020 వార్షిక జిల్లా సదస్సు రెండు రోజులపాటు స్థానిక వైజాగ్ కన్వెన్షన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు రికార్డుస్థాయిలో 1000 మంది రొటేరియన్లు ఇచ్చాపురం నుండి విజయవాడ వరకు ఆరు జిల్లాల నుంచి 78రోటరీ క్లబ్ల నుండి హాజరయ్యారు. రోటరీ క్లబ్ విశాఖపోర్టుసిటీ ఆతిధ్యమిచ్చిన ఈ సదస్సుకు రోటరీ ఇంటర్నేషనల్-3020 డిస్ట్రిక్ట్ గవర్నర్ జి.విశ్వనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై, రోటరీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ తరపు ప్రతినిధి రొటేరియన్ కె.కృష్ణ శెట్టి (రోటరీ క్లబ్-మంగుళూరు) వారితో కలసి ప్రారంభించారు. ఏడు ద్విభాషా స్పీకరు సదస్సులు, భారతీయ సమాజం ఎదుర్కొంటున్న నిర్వహణ, సంబంధిత, సామాజిక-మానసిక, సమాచార సంబంధిత సమస్యలకు సంభధించిన అంశాలను చర్చించారు. నిర్వహణ నిపుణులు, విద్యావేత్తలు, తెలుగు పండితులు, ఆధ్యాత్మిక గురువులు, ప్రేరేపకులు, మొదలైనవారు ప్రసంగించారు. వారందరూ సమాజ సేవ కోసం ఒక మార్గదర్శిని రూపొందించుటపై రొటేరియన్లు దృష్టిపెట్టాల్సినదిగా సూచించారు. అన్ని వ్యక్తిగత క్లబ్ సభ్యులు సమాజానికి సేవ అందించుటలో పాత రోటరీ సిద్ధాంతాలను గమనించవలసిన విషయాన్ని ఉద్బోధించారు. సీనియర్ రొటేరియన్లచే నిర్వహించిన ప్లీనరీ సదస్సు నందు ప్రపంచ వ్యాప్తంగా రోటరీ ఇంటర్నేషనల్ వారిచే గుర్తించిన సమాజసేవలోని దృష్టిసారించవలసిన ఏడు అంశాలలోని సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాల గురించి చర్చలు జరిపాయి. ఈ సదస్సులో గీతం డీమ్డ్ యూనివర్శిటీ ప్రెసిడెంట్ ఎమ్.భరత్ డిజిటల్ యుగంలోని విద్యా సవాళ్ళను విశదీకరించారు. సినీ కళాకారుడు ఎమ్.విద్యార్థి సభ్యులలో దాగిన అంతర్గత భావాలను ప్రోత్సహించే దిశగా ప్రసంగించారు. సినీ రచయిత చంద్రబోస్ తమ వాక్చాతుర్యంతో సభ్యులను ఆకట్టుకున్నారు. దేశం నలుమూలల నుండి హాజరైన కళాకారులు సభకులను అలరించారు. ఏడు రాష్ట్రాల సాంప్రదాయక నృత్యరీతులు, సమకాలీన సంగీతం ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా రోటరీ ఇంటర్నేషనల్ ఫండ్‌కు విశాఖపోర్టు సిటీ 25,000 యూఎస్ డాలర్లు, ఇతర క్లబ్‌లు సంయుక్తంగా 75,000 యూస్ డాలర్లు విరాళాలను ప్రకటించి రొటేరియన్లు తమ దాతృత్వం చాటారు.

మూఢనమ్మకాలపై అవగాహన

పాచిపెంట,న్యూస్‌లీడర్ : గిరిజన మారుమూల గ్రామాలలో చిల్లంగి,చేత బడిలాంటి మూఢనమ్మకాలను వదిలి శాస్త్రీయ దృక్పధంతో ఆలోచించాలని సాదారు సిఐ ఇలియాస్ మహ్మద్ గిరిజనులకు సూచించారు. ఎలక్షన్‌లు దగ్గర పడుతుండటంతో సమస్యత్మక గ్రామాలను గుర్తిం చేందుకు సాలూరు సిఐ, పాచిపెంట ఎస్ఐ సన్యాసి నాయుడు ఈ రోజు కుంతాం, ఊబిగుడ్డి,మెట్టగుడ్డి, కుంతాంబడీవలస గ్రామాలను సందర్శించారు. గిరిజనులకు ఓటు హక్కు వినియోగించుకోవడంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రవాణా సదుపాయాలను స్వయంగా చూసారు. గిరిజనుల్లో ఇంకా మూఢనమ్మకాలు వీడి శాస్త్రీయ దృక్పదంతో ఆలోచించాలని అందరూ పిల్లలను చదివించాలని, ప్రతి రోజు స్నానం ,మంచి అలవాట్లుతో జీవించాలని మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

పార్వతీపురం,న్యూస్‌లీడర్ మండలంలోని పెదబొండపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి తయారు చేసిన ప్రాజెక్టును జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థి డి.సునీల్‌ను, గైడ్ ఉపాధ్యాయుడు పి.చంద్రమౌళీశ్వరరావును ప్రధానోపాధ్యాయిని ప్రసన్నలక్ష్మి, సహోద్యోగులు అభినందించారు.ఈ నెల 14, 15వ తేదీల్లో జాతీయ స్థాయిలో దిల్లీలో నిర్వహించే పోటీల్లో ప్రదర్శనకు సునీల్‌కు పిలుపు వచ్చింది.

మైనారిటీ విద్యార్థులకు గ్రూప్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

విజయనగరం: రాష్ట్రానికి చెందిన మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులైన ముస్లింలు, నూర్ భాషాలు, క్రిష్టియన్లు (బి.సి-బి), పారశీకులు, సిక్కులు, నియోబుద్ధులు మొదలగు వారికి ఎన్.టి.ఆర్. ఉన్నత విద్యాధరణ పథకం ద్వారా ప్రఖ్యాత కార్పోరేట్ సంస్థలలో గ్రూప్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా మైనరిటిల సంక్షేమ అధికారి అన్నపూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ శాఖ అద్వర్యంలో గల సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ అఫ్ మైనారిటీస్ ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. ఆశక్తి గల అరులైన అభ్యర్థులు గ్రూప్-1 శిక్షణకు ఈ నెల 07వ తేదీ లోగా www.jnanabhumi.in అనే వెబ్‌సైట్‌లో ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రూప్-2,3 లకు అరులైన అభ్యర్థులు www.cedmnwdap.org అనే వెబ్ సైట్లో ఆన్లైన్ చేసుకోవాలని వివరించారు. ఈ నెల 05 వ తేదీ లోగ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 12వ తేదీలోగా సబ్మిట్ చేయాలని తెలిపారు. తదుపరి దరఖాస్తులు పరిశీలించబడవని తెలిపారు.

ఉపాధ్యాయుల అక్రమ అరెస్ట్‌లపై నిరసన



నిరసన తెలుపుతున్న యుటీఎఫ్ నాయకులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : సీపీఎస్ విధానం రద్దుచేయాలని యుటీఎఫ్ ఆద్వర్యంలో గుంటూరు నుంచి చేపట్టిన మహాపాదయాత్రను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టులు చేసినందుకు స్థానిక విద్యాశాఖ కార్యాలయ అవరణలో యుటీఎప్ మండల నాయకులు నల్ల బ్యాడ్జీలతో నింసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 1,84,000 మంది సీపీఎస్ ఉద్యోగులు గత 4సంవత్సరాలుగా సీపీఎస్ ంద్దుచేయాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తున్నాప్పటికీ తమకు మాత్రం పట్టించుకోవటం లేదని మండల నాయకత్వం తెలిపింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ ఆర్ పట్నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి జి. నారాయణరావు, గౌరవ అద్యక్షులు కె. భాస్కరరావు, ఆర్. రాంప్రసాద్, ఎం. రామ్మోహన్ , మెండ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

లక్కవరపుకోట ,న్యూస్ లీడర్ : సీపీఎస్ విధానం రద్దు చేసి పాల పెన్షన్ పునర్దురించాలని ఐదు మండలాల ఉపాధ్యాయులు ఎల్.కోట మండల సీపీఎస్ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు బండారు మోహన్‌రావు ఆధ్వర్యంలో ఎల్.కోట మండలం కేంద్రంలో అరకు - విశాఖ్ రోడ్డులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 250 మంది ఉపాధ్యాయులు ప్లేకార్డులు పట్టుకొని ముందుగా అరకు -విశాఖ రోడ్డులో మానవ హారం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా స్థానిక ఎమ్మెల్యే లలితకుమారి గృహానికి వెళ్లి నినాదాలు చేసారు. పాల పెన్షన్ విధానంతో పదవి విరామణ అనంతరం ఎంతో లబ్ది చెందారని ప్రస్తుత విధానంతో ఎంతో మంది ఉద్యోగస్తులు అవస్థలు పడుతున్నారని వాపోయారు. ప్రస్తుతం జరుగుతున్న శాసన సభ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి పాస్ చేయించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెలేకి సూచించారు. సీపీఎస్ విధానం రద్దు చేయకపోతే పరాభావం తప్పదని చూచాప్రాయంగా వెల్లడించారు. ప్రభుత్వం అర్ధరహితంగా జారీ చేసిన జీవోలను తహణమే రద్దు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దుకు ప్రభుత్వం కట్టుబడి వుందని ప్రస్తుతం జరగుతున్న పెన్షన్‌లో సహచారులతో చర్చించి బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట ,వేపాడ, జామి, ఎస్.కోట, కొత్తవలస, మండలాలకు చెందని జి.రామారావు, ఐ.జగదీష్,టి.బ్రహ్మాజీ, జానికీరామ్, సురేష్,నారాయణరావు, శ్రీనువాస్,ఈశ్వరరావు తదితరులు ఉపాధ్యాయులు పాల్గన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
బుధవారం 6-2-2019


విపక్షాలపై సీబీఐ, ఈడీ ఉస్కో.. ఉస్కో!



వినాశకాలే విపరీత బుద్ధి



బహుశా ఇంత దుర్మా ర్గమైన పాలన రాష్ట్ర చరిత్ర లోనే ఉండదని అనడానికి వెనుకాడనక్కర్లేదు. పెన్షన్లను ఇస్తున్నారని వాటిని పొందే వారిచేత, డ్వాక్రా మహి ళలకు ఏదో లబ్ధి చేకూరుస్తున్నారని వారిచేత.. తెలుగుదేశం పార్టీకి ఓటే యాలని ఒట్టు పెట్టించు కుంటున్నారు! పెన్షన్ మొత్తాన్ని పెంచినందుకు, డ్వాక్రా మహిళలకు వెయ్యి రూపాయలు చేతిలో పెడు తున్నందుకు.. వారంతా తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉండాలని ఒట్లు పెట్టుంచుకుంటున్నారు. ప్రతి యోజకవర్గంలోనూ, ప్రతి మండ లంలోనూ.. తెలుగుదేశం నేతలు.. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల చేత ఇలాంటి పనులు చేయిస్తూ ఉన్నారు.ఒట్టేయము అనే వాళ్లకు పెన్షన్లు ఇవ్వడంలేదు, పలుచోట్ల దాడులు కూడా జరగడం విస్మయకరమైన అంశం. వచ్చే ఎన్నికల్లో నెగ్గడానికి ఇలాంటి దుర్మార్గమైన పద్ధతులను అనుసరిస్తోంది తెలుగుదేశం పార్టీ. వాస్తవానికి పెన్షన్లను ఇచ్చే ప్రోగ్రామ్ తో ఎమ్మెల్యేలకు, తెలుగుదేశం నేతలకూ సంబంధం లేదు. అది అధికారుల పని. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల పెన్షన్ల పంపిణీ ప్రోగ్రామ్ లో ఎమ్మెల్యేలు, వాళ్ల అను చరులు, తెలుగుదేశం నేతలు, ఇంకా ఎమ్మెల్యేల కుటుంబీకులు పాల్గొన్నారు. వీళ్లు తమ చేతులు మీదుగా పెన్షన్లను అందించారు. ఎలాంటి రాజ్యాంగ బద్ధమైన హోదాలేని ఎమ్మెల్యేల భార్యలు, కోడళ్లు, కూతుళ్లు, బామ్మర్దులు, అల్లుళ్లు.. పెన్షన్లను పంపిణీ చేశారు. ఇలా పెన్షన్ల పంపిణీ ప్రోగ్రామ్ ను పార్టీ ప్రచార కార్యక్రమంగా మార్చుకున్నారు.డ్వాక్రా మహిళలను తెలుగుదేశం నేతలు కాలితో తన్ని తీవ్రంగా గాయపరిచారు. వినాశకాలే విపరీత బుద్ధి అనడం తప్ప.. ఇలాంటి దాష్టీకాలపై ఇంకేం చెప్పలేం!

నీకేమయిందీ..నాగబాబూ



నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది. ఈ మాటను మెగా బ్రదర్ నాగబాబు మర్చిపోయినట్టున్నాడు. నోరేసుకుని అందరి మీదా పడిపోతున్నాడు. ఒకప్పుడు నాగ బాబు మాటకు మాట భలేగా సమాధానం చెప్పాడని మెచ్చుకున్నవాళ్లే ఇప్పుడు ఇంత ఓవర్ యాక్షన్ అవసరమా అని అంటున్నారు. ఇదంతా నాగబాబు స్వయం కృతాపరాథమే.గతంలో నాగబాబు కత్తిమహేష్ పై విమ ర్శలు చేశాడంటే అది అవసరం, శ్రీరెడ్డి విషయంలో ఫ్యామిలీ తరపున వకాల్తా పుచ్చుకున్నాడంటే అది ఆత్మాభిమానం. పవన్ కల్యాణ్ తెలియదన్న బాలయ్యను సోషల్ మీడియాలో చెడుగుడు ఆడు కున్నాడంటే అది తమ్ముడిపై ఉన్న ప్రేమ. మరిప్పుడు నాగబాబు చేస్తు న్నదేంటి? సోషల్ మీడియా వేదికగా తన సొంత యూట్యూబ్ ఛానెల్ ని అడ్డం పెట్టుకుని నాగబాబు చేస్తున్న హంగామా ఏవగింపు కలిగి స్తోంది. లోకేష్ బాబు భాషా పరిజ్ఞానంపై జోకులేశాడు సరే, చంద్ర బాబుపై విమర్శలు చేశాడు సరే, చివరికి ప్రతిపక్షనేత వైఎస్ జగన్ పై కూడా ఎగిరిపడేసరికి మెగా అభిమానులు కూడా నాగబాబుని చీదరించుకుంటున్నారు. సమయం సందర్భం లేకుండా నాగబాబు ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడనే చర్చ మొదలైంది.ఈ ఎపిసోడ్ కి పరాకాష్టలా ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంపై కూడా నోరు పారేసుకున్నాడు నాగబాబు. మహిళల వస్త్రధారణ విషయంలో బాలు ఆవేదనపై అతిగా రియాక్ట్ అయ్యాడు. అంతా చూస్తుంటే అంతా నా ఇష్టం అంటూ కౌరవుడు సినిమాలో చేసినట్టు నాగబాబు ఇప్పుడు రియల్ లైఫ్ లో కూడా చేసేట్టు కనిపిస్తున్నాడు.

టీడీపీకి ఆమంచి గుడ్‌బై?



ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ... అత్యంత ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో అధికార టీడీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. కడప జిల్లాలో టీడీపీ తరపున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మొన్న టీడీపీకి గట్టి షాకిస్తూ వైసీపీలో చేరి పోయారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ను ఆయన సొంత జిల్లాలోనే దెబ్బ కొట్టేద్దామని భావిస్తూ వచ్చిన టీడీపీకి ఈ పరిణామం పెద్ద షాకింగేనని చెప్పక తప్పదు. అయితే ఆ తరహాలోనే ఇప్పుడు ప్రకాశం జిల్లాలోనూ మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంటోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. గడచిన ఎన్నికల్లో ప్రకాశం జిల్లా చీరాల నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆమంచి కృష్ణమోహన్ ఘన విజయం సాధించారు.ఆమంచిలో టీడీపీ పట్ల పెరుగుతున్న వ్యతిరేకత – వైసీపీ నేతలతో ఆయన భేటీ అవుతారన్న సమాచారం ఉన్న నేపథ్యంలో చంద్రబాబు... తనదైన మంత్రాంగం నెరపినట్టుగా కూడా తెలుస్తోంది. అంతేకాకుండా ఏదో తాయిలాలు – మరేదో అభివృద్ధి చెబుతూ చంద్రబాబు... ఆమంచిని చాలా రోజుల నుంచే ఆపుతూ వచ్చారట. అయితే ఆమంచి ఏమాత్రం వెనక్కు తగ్గలేదట. మొత్తంగా అటు చంద్రబాబు బుజ్జగింపులు ఇటు సాయిరెడ్డి మంత్రాంగంతో ఫైనల్ గా వైసీపీ వైపే మొగ్గిన ఆమంచి టీడీపీకి ఝలక్కిచ్చేందుకే నిర్ణయం తీసుకున్నారట. మరో రెండు రోజుల్లోనే ఆమంచి వైసీపీలోకి చేరిపోయే అవకాశాలున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి.

ఫెడరల్ స్పిరిట్ మిస్సవటంలేదా?



(ప్రత్యేక ప్రతినిధి)

హేమిటో ఇది... బెంగాల్లో సీబీఐని అడ్డుకోవడం అంటే మోడీపై పోరాటంలాగా చిత్రీకరిస్తున్నారు. సీబీఐ అధికారుల్ని జీపుల్లో కుక్కి, ఠాణాలకు తరలించిన మమత, తనకేదో అన్యాయం జరుగుతున్నట్టుగా అర్ధరాత్రి ధర్నాకు దిగగానే ఇక మోడీ వ్యతిరేకులందరికీ ఆమె ఓ ఆడపులిలా కనిపించింది. చంద్రబాబు సహా మోడీ వ్యతిరేక నేతలంతా జై మమత అన్నట్టుగా అర్జెంటుగా సంఘీభావ సందేశాలు గుప్పించారు. కానీ ఇక్కడ కేవలం మోడీ కోణంలో చూస్తున్నారే తప్ప కోట్ల మంది బెంగాలీ ఆర్థిక అక్రమాల బాధితుల కోణంలో (ఒడిశా వాళ్లూ ఉన్నారు) చూడటం లేదు. పైగా ఆర్థిక నేరగాళ్లకు వంతపాడుతున్నాం, బాధితుల్ని మోసగిస్తున్నాం అనే కనీస స్పృహను కూడా కోల్పోయారు... ఎందుకు..? తాము సపోర్టు చేసే ఆర్థిక అక్రమార్కులు. తమ పార్టీల గురివిందల గురించేనా ఈ వర్రీ అంతా..? సో, అక్రమార్కులను అండగా నిలవడం, సుప్రీం ఆదేశాలనూ ధిక్కరించి, తమవి ప్రత్యేక దేశాలు, అవసరమైతే ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటాం అన్నట్టుగా వ్యవహరించడమేనా సోకాల్డ్ ఫెడరల్ స్పిరిట్..? అసలు కథ ఏమిటంటే..? రోజ్ వ్యాలీ అనే ఓ పొంజి స్కీమ్ (మోసపూరిత చెయిన్ స్కీమ్... శారదా చిట్ ఫండ్. ఈ రెండు పెద్ద స్కాములు.. వాటిల్లో పలువురు మమత పార్టీ నాయకులు. (ఒకాయన మమతతో ఉండీ ఉండీ ఆమధ్య బీజేపీలో చేరాడు.) ఈ స్కాములు బయటపడగానే మమత ఓ సిట్ ఏర్పాటు చేసింది తూతూమంత్రంగా... దానికి రాజీవ్ కుమార్ అనే ఓ ఐపీఎస్ అధికారిని వేసింది. తను ఆమె చెప్పినట్టు ఆడుతూ కీలకాధారాలు గల్లంతు చేశాడనేది మరో ఆరోపణ. ఇన్నేళ్లలో మమత ఆ స్కాముల విషయంలో ఉద్ధరించిందీ లేదు. బాధితులకు ఉపశమనమూ లేదు. ఆమె పేరుకు కాళ్లకు సాదాసీదా చెప్పలతో, నిరాడంబరంగా ఓ మహిళాగాంధీలా కనిపిస్తుంది... కానీ వెనక ఉండి అసలు కథలన్నీ నడిపించేది తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీ. (అల్లుళ్లు అంటేనే అంత... గతంలో తెరపై ఎన్టీయార్, వెనుక పార్టీ యవ్వారాలన్నీ నడిపించింది చంద్రబాబు... అలాగన్న మాట.) తను ప్రధాని పదవిపై కన్నేసి, రాష్ట్రంలో ఈ అభిషేకుడికి పట్టాభిషేకం చేయాలని ఆమె ఆలోచన... అతని వెనుక ఆర్థిక అక్రమాలు, అనేక ఆరోపణలు... సో, ఏం జరిగింది..?రాజీవ్ కుమార్.. ఈ ఫోటోలో ఎడమపక్క కూర్చున్నది ఆయనే. "ప్రపంచంలోకెల్లా అత్యుత్తమ అధికారి... తన సర్వీసులో ఒకేరోజు సెలవు పెట్టాడు తెలుసా..?" అని మమత సర్టిఫికెట్టు ఇస్తున్నది తనకే... ఆమె ధర్నా చేస్తుంటే అక్కడే ఓ కార్యకర్తలాగా కూర్చున్నాడు తను... సెలవు కూడా పెట్టకుండా మమత చెప్పిన పనులన్నీ చేయడమే తన సర్వీసు... అందుకే తను అత్యుత్తమ అధికారి.. సీబీఐ పిలుస్తుంటే చాలారోజులుగా తప్పించుకు తిరుగుతున్నాడు. అంతటి అత్యుత్తమ అధికారి... మరి సీబీఐ ఎందుకు ఎంటరైంది..? మమతను అరెస్టు చేయటానికి కాదు, మోడీ పంపించిందీ కాదు.. బాధితులు సుప్రీంను ఆశ్రయిస్తే, సుప్రీం సీబీఐ విచారణకు ఆదేశించింది. కానీ సీబీఐ విచారణకు వచ్చినప్పుడల్లా మమతే ఏసీబీ కేసులు పెట్టి, అడ్డుతగులుతున్నది... ఇప్పుడు ఏకంగా అరెస్ట్ చేసిపారేసింది. ఇదండీ మమత ఆక్రోశం వెనుక అసలు కథ. మరి చంద్రబాబు తనకు ఎందుకు సపోర్ట్ చేస్తున్నట్టు..? ఏపీలో నూ తన పార్టీ గురివిందలు ఎందరో.. తనతో సహా వాళ్లందరిపైనా సీబీఐ ఎక్కడ పడుతుందో అని కదా ఉలిక్కిపాటు... అందుకే కదా సీబీఐ రాష్ట్రానికి రాకుండా జీవో ఇచ్చింది... సీబీఐ రావద్దు, ఎన్ఐఏ రావద్దు. ఈడీ దాడులు ఉండొద్దు... ఇదొక ప్రత్యేక దేశం, దానికి తనేదో నియంత అయినట్టు..? అందుకే మమతలు, చంద్రబాబులు, అఖిలేష్ యాదవ్లు, స్టాలిన్లు అంతా దీన్ని మోడీపై వ్యతిరేకపోరాటం అని ప్రజల్ని భ్రమింపజేస్తున్నారు... దానికి ఫెడరల్ స్పిరిట్ అనే ఓ బ్రహ్మపదార్థాన్ని తెరపైకి తీసుకొస్తున్నారు... ఇప్పుడు సీబీఐ సుప్రీంకు వెళ్లి 'అయ్యా, మీరు చెప్పినట్టే దర్యాప్తు చేస్తున్నాం కానీ సదరు రాష్ట్ర ప్రభుత్వం రానివ్వడం లేదు' అంటూ ఓ పిటిషన్ వేస్తారు... ఇక తరువాత కథ సుప్రీం చూసుకుంటుంది...

అందరూ దొంగలేనా

ప్రత్యేక ప్రతినిధి

విషయం ఏమిటంటే... మాయావతి, మమత, రాహుల్, సోనియా, చంద్రబాబు, కేవాల్, కనిమొళి, పినరై విజయన్, కుమారస్వామి, చిదంబరం, ఫరూక్ అబ్దుల్లా, తేజస్వీ యాదవ్, అఖిలేష్ సహా ఇంకా ఏయే నేతలపై ఏమేం కేసులున్నాయో, ఎంత ప్రజాధనాన్ని కొట్టేశారో, ఆ కేసులు ఏయే స్థితిలో ఉన్నా యో మొత్తం సవివరంగా రాసుకొచ్చింది... థాంక్స్ జ్యోతీ... ఇందులో చాలా కేసుల గురించి, వీళ్ల నలుపు చరిత్రల గురించి తెలుగు పాఠకులకు, తెలుగు ప్రజలకు ఇప్పటిదాకా కొంత మాత్రమే తెలుసు. పోనీలే, మమత ఎపిసోడ్ పుణ్యమాని అందరి చరిత్రల్నీ ఒకేచోట గుదిగుచ్చి ఏపీ పాఠకుల కళ్లు తెరిపించావు... ఏ ఒక్కడూ శుద్ధపూస కాదు. అంతా ఓ తాను ముక్కలే. అధికారంలో ఉన్న ప్రతిఒక్కరి కిందా గురివింద నలుపే ఉన్నదీ అని తేల్చేశావు... సూపర్..చంద్రబాబు కూడా ఏమంటున్నాడు..? పాత కేసుల్ని తవ్వి, సీబీఐని ఉసిగొల్పుతున్నారు, వాటీజ్ దిస్ అన్యాయం, వాటీజ్ దిస్ అక్రమం అంటున్నాడు... కేసులు పాతవే అయినా, కేసులు ఉన్నట్టు అంగీకరిస్తున్నట్టేగా మీస్టర్ చంద్రబాబూ... మరి కేసులంటూ ఉన్నప్పుడు ఆ చీకటి కథలేమిటో తేలాలి కదా... మీమీ రాష్ట్రాల్లో జనం వోట్లు వేసినంత మాత్రాన అవన్నీ మాఫీ అయిపోయి, అందరూ నిప్పులు అని తీర్పు చెప్పినట్టు కాదు కదా... సరిగ్గా ఈ పాయింటు దగ్గరే ఆంధ్రజ్యోతికి ఏదో క్లారిటీ ఇవ్వాలని అనిపించినట్టుంది... కేవలం మోడీని వ్యతిరేకించే విపక్షనేతల్నే సరిగ్గా ఎన్నికల ముందు సతాయించటానికి పూనుకున్నదీ అని రాస్తూపోయింది... అంటే జగన్ మాటేమిటి.? కేసీయార్ మాటేమిటి..? అని పరోక్షంగా అడుగుతున్నది... అదేసమయంలో మోడీ, యోగి, అమిత్ షా తదితరులపై సీబీఐ కిమ్మనడం లేదు అని ఫ్లోలో నాలుగు అబద్దాలు రాసిపారేసింది. ఎందుకంటే.. ఆంధ్రజ్యోతి రాసిన ప్రకారమే... ప్రస్తుతం మోడీపై గానీ, అమిత్ షాపై గానీ సీబీఐ కేసులు ఏమీ పెండింగులో లేవు. ఒకటీరెండు అంశాలపై దర్యాప్తు కోరుతూ సుప్రీంలో కేసులు పడ్డాయి గానీ, సుప్రీం వాటిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించలేదు... ఇక యోగీపై, ఇతర బీజేపీ సీఎంలపై ఉన్న సీబీఐ కేసులేమిటో ఆంధ్రజ్యోతే చెప్పాలి. ఇంతమంది విపక్ష నేతల జాతకాలు చెప్పి, బీజేపీ ప్రముఖులు, సీఎంల జాతకాలు ఎందుకు చెప్పకుండా వదిలేసినట్టు..?

చేపల కూర తెచ్చిన తంటా!

అత్తతో తగాదా పడి కుమారులకు విషమిచ్చి తానూ సేవించిన మహిళ

ఇద్దరు కుమారులు మృతి, మహిళ పరిస్థితి విషమం




టీ.నగర్ : చేపల కూర కోరిన అత్తతో తగాదా పడి ఓ మహిళ ఆదివారం ఇద్దరు కొడుకులతో కలిసి విషం సేవించింది. ఇందులో ఇద్దరు కుమారులు చనిపోగా, ఆ మహిళ పరిస్థితి విషమంగా ఉంది. వివరాలు.. విల్లుపురం జిల్లా, దిండివనం సందైమేడు ప్రాంతానికి చెందిన ప్రభు (32) ఆటోడ్రైవర్. ఇతని భార్య అమ్ము (28). వీరికి కమలేష్ (8), యోగేష్ (2) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. కమలేష్ మూడో తరగతి చదువుతున్నాడు. అనారోగ్యానికి గురైన ప్రభు రెండు నెలల క్రితం మృతిచెందాడు.దీంతో అమ్ము తన ఇద్దరు కొడుకులు సహా అత్త మీన (55)తో కలిసి ఉంటున్నారు. ఇదిలాఉండగా చేపల పులుసు చేయమని అత్త మీనా, అమ్మును కోరింది. దీంతో ఇరువురి మధ్య తగాదా ఏర్పడింది. దీంతో మనస్తాపానికి గురైన అమ్ము ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇద్దరు కుమారులకు విషమిచ్చి తానూ సేవిం చింది. దీంతో స్పృహతప్పిన వారిని ఇరుగు పొరుగు వారు చికిత్సల కోసం దిండివనం ప్రభుత్వ ఆస్ప త్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ కమలేష్, యోగేష్ మృతి చెందారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అమ్మును మెరుగైన చికిత్స కోసం పుదుచ్చేరి జిప్మర్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ వైద్యులు ఆమెకు తీవ్ర చికిత్సలు అందిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చనేతల పిచ్చి వాగుడు

మీ ఆవిడ పదివేలు దొబ్బింది

వంద యూనిట్లు ఫ్రీగా తీసుకుంటున్నావ్.

వైసీపీలో తిరుగుతు పింఛన్ తీసుకోవడానికి నీకు సిగ్గులేదా'

చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో టీడీపీ నాయకులు సహనం కోల్పోతున్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే అభద్రతా భావంతో జనాలపై నోరుపారేసుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీ మద్దతుదారులు ప్రభుత్వ పథకాలకు అనరులు అంటూ దుర్భాషలాడుతున్నారు. పథకాల కింద ప్రజలకు ఇచ్చే డబ్బును తమ సొంత జేబుల నుంచి ఇస్తున్నట్లు పచ్చనేతలు ఫీలైపోతున్నారు. వారం రోజుల క్రితం మంత్రి అచ్చెన్నాయుడు తమ అనుచరుల వద్ద బూతు పురాణం విప్పగా.. నిన్న ప్రభుత్వ విప్, వివాదాస్పద ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఓ వృద్ధుడైన పింఛన్ దారుడిపై చిందులు తొక్కారు. గతంలో చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్ కూడా టీడీపీకి ఓటు వేయకపోతే.. తామేసిన రోడ్లపై నడవద్దని, తామిచ్చే ఫించన్లు, రేషన్ తీసుకోవద్దని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

'ఏంరా వంద యూనిట్లు ఫ్రీగా తీసుకుంటున్నావ్.. మీ ఆవిడ పదివేలు దొబ్బింది. మీ అమ్మ మూడు వేలు తీసుకుంటుంది. రుణమాఫీ వస్తే అది దొబ్బావ్.. ఇవన్నీ దొబ్బి మళ్లీ ఓటేయ్యవా' అని ప్రజలను నిలదీయా లంటూ తన అనుచరుల వద్ద అచ్చెన్నాయుడు బూతు పురాణం విప్పారు. ఈ వ్యాఖ్యలతో అవాక్కైన ప్రజలు మంత్రి తన సొంత ఇంట్లోని డబ్బులు ఏమైనా ఇస్తున్నారా.. మమ్మల్ని అవమానించేలా ఎలా మాట్లాడు తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక సోమ వారం దెందులూరు నియోజకవర్గం విజరాయి గ్రామంలో పింఛన్ తీసుకోవడానికి వచ్చిన 75 ఏళ్ల వృద్ధుడిపై 'నీ కొడుకులు వైఎస్సార్‌సీపీలో తిరుగుతుంటే పింఛన్ తీసుకోవడానికి నీకు సిగ్గులేదా' అంటూ చింతమనేని విరుచుకుపడటం హాట్‌టాపిక్ అయింది. అంటే ప్రభుత్వ పథకాలు కేవలం టీడీపీ వారికేనా.. ప్రతిపక్ష పార్టీ మద్దతుదారులకు వర్తించవా? అంటూ ఆ వృద్ధుడి కొడుకులు నిలదీయడంతో చింతమనేని మరింత దౌర్జన్యానికి దిగారు.

ప్రమాణం చేయకపోతే చెక్కు లేదు..

సరిగ్గా ఎన్నికల ముందు డ్వాక్రా మహిళల కోసం పసుపు-కుంకుమ చెక్కులంటూ కొత్త డ్రామాకు సీఎం చంద్రబాబునాయుడు తెరలేపగా.. ఆయన అనుచరవర్గం ఈ చెక్కులను అడ్డుపెట్టుకుని బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతోంది. టీడీపీకి ఓటు వేస్తామని ప్రమాణం చేస్తేనే చెక్కులిస్తామని హుకుం జారీ చేస్తోంది. సోమవారం అనంతపురం జిల్లా రాప్తాడులో పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో టీడీపీకి ఓటు వేసేందుకు ప్రమాణం చేయడానికి నిరా కరించిన డ్వాక్రా మహిళలపై పరిటాల వర్గీయులు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వేయాలంటూ ప్రమాణం చేయిం చుకోవడం, ప్రమాణం చేయకపోతే చెక్కులు ఇవ్వక పోవడం ఏమిటని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

మాల్యా మైండ్ బ్లాంక్..

భారత్ కు అప్పగింతకు బ్రిటన్ సంతకం



విలాస పురుషుడు...బ్యాంకులకు రూ.వేల కోట్లు టోకరా పెట్టి బ్రిటన్కు పారిపోయిన పారిశ్రామిక వేత్త విజయ్ మాల్యా మైండ్ బ్లాంకయ్యే నిర్ణయం వెలువడింది. సుమారు రూ.9 వేల కోట్ల మేర బ్యాంకులను మోసగించి విదేశాలకు పారిపోయిన మాల్యాను భారత్ కు రప్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా మాల్యాను భారత్ కు అప్పగించేందుకు ఆమోదం తెలుపుతూ బ్రిటన్ సోమ వారం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై ఆ దేశ హోం శాఖ మంత్రి సాజిద్ జావీద్ సంతకాలు చేశారు.2017 ఏప్రిల్లో మాల్యాను అరెస్ట్ చేసిన స్కాట్లాండ్ పోలీసులు అనంతరం బెయిల్ పై విడుదల చేశారు. తనను భారత్ కు అప్పగిస్తూ వెస్ట్ మినిస్టర్ కోర్టు వెలువరించిన తీర్పుపై హైకోర్టులో అప్పీల్ చేస్తానని మాల్యా ఇప్పటికే వెల్లడించారు. గతేడాది డిసెంబర్ 10న న్యాయమూర్తి ఆర్బుత్ నాట్ తీర్పు వెలువరిస్తూ... తన ఆర్థిక లావాదేవీలపై మాల్యా భారత్ కోర్టుల్లో సమాధానం చెప్పాల్సిన అవసరం కనిపిస్తున్నదని పేర్కొన్నారు. తప్పుడు పత్రాల ద్వారా రుణాలు పొందినట్లు స్పష్టంగా తెలుస్తున్నదని – మనీ ల్యాండ్రింగ్ కు మాల్యా కుట్ర పన్నినట్లు ప్రాథమికంగా తేలినట్లు చెప్పారు. మాల్యాను భారత్ కు అప్పగించిన తరువాత ఆయనను ఉంచబోయే ముంబైలోని ఆర్థర్ రోడ్ జైలులో ఉన్న బ్యారక్ 12లో వసతులు సరిగా లేవని ఇది మానవ హక్కుల ఉల్లంఘన అని మాల్యా తరఫు న్యాయవాది వాదనను ఆమె తోసిపుచ్చారు. అక్కడి వసతులపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో మాల్యాను భారత్ కు పంపే ప్రక్రియ ప్రారంభమైంది.

ఆది నుంచి నేరాల చరిత్రే

- వెలుగులోకి వస్తున్న జయరాం హత్య కేసులోప్రధాన నిందితుడు రాకేష్ రెడ్డి అక్రమాలు
- ఎమ్మెల్యేల పేరు చెప్పుకొని దందాలు



జీడిమెట్ల: ఆర్థిక లావాదేవీ నేపథ్యంలో హత్యకు గురైన జయరామ్ కేసులో రాకేష్‌రెడ్డి ప్రధాన నిందితుడని తేలడంతో కుత్బుల్లాపూర్‌లో కలకలం రేగింది. వివాదాస్పదుడిగా ముద్రపడిన రాకేష్ రెడ్డిపై గతంలో కూకట్‌పల్లి, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. టీడీపీ నాయకుల వెంట తిరుగుతూ అటు ఏపీ సీఎం చంద్రబాబు, అతడి తనయుడు లోకేష్ పేర్లు చెప్పుకుని హైదరాబాద్‌లో పలు సెటిల్‌మెంట్లకు పాల్పడినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అటు కాంగ్రెస్, ఇటు టీడీపీ నేతలకు టికెట్లు ఇప్పించడం మొదలు, ప్రచారంలో సైతం అన్నీ తానై వ్యవహరించాడు. కుత్బుల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభల్లో ఏపీ సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో రాకేష్‌రెడ్డిని పొగడడం విశేషం.

తల్లిదండ్రులపైనే దాడి..

తమ కుమారుడు ఇంటికి రావడం లేదని రాకేష్‌రెడ్డి తల్లిదండ్రులు పద్మ, శ్రీనివాస్‌రెడ్డి 2017 ఫిబ్రవరిలో అతని స్నేహితుడు రాజేందర్‌రెడ్డికి ఫోన్ చేసి అడిగారు. అదే రోజు రాత్రి ఇంటికి వచ్చిన రాకేష్‌రెడ్డి తల్లిదం డ్రులను అసభ్యంగా దూషించడమేగాక, దాడి చేయ డంతో పాటు చంపుతానని బెదిరించాడు. దీంతో తమ కుమారుడి నుంచి తమకు ప్రాణహాని ఉందని పద్మ, శ్రీనివాస్‌రెడ్డి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా 225/2017 నంబర్‌తో కేసు నమోదైంది.

ఎమ్మెల్యే పేరు చెప్పుకుని....

రాకేష్ రెడ్డి గతంలో కూకట్‌పల్లిలోనూ పలువురిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన సంఘటనలు ఉన్నాయి. చింతల్‌కు చెందిన చౌదవరం మహేష్ కుమా ర్‌తో కలిసి అతను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేరు చెప్పి సుమారు ఆరు ఇండస్ట్రీలు, గ్రీన్ బావార్చి హోటల్, వస్త్ర దుకాణాల్లో రూ. 12.55 లక్షలు వసూలు చేశాడు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అనుచరుడిగా చెప్పు కుంటూ భాగ్యనగర్ కాలనీలోని గ్రీన్ బావార్చి రెస్టా రెంట్ యజమానిని బెదిరించి రూ.30 వేలు డిమాండ్ చేశాడు. దీంతో ఎమ్మెల్యేకు సమీప బంధువైన రెస్టా రెంట్ యజమాని భాస్కర్‌రావు కృష్ణారావుకు ఫోన్ చేసి ఈ విషయం తెలిపాడు. ఎమ్మెల్యే సూచనమేరకు భాస్కర్‌రావు కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని రాకేష్ రెడ్డిని రిమాండ్‌కు తరలించారు.

అంతా డ్రోన్ల మయం



డ్రోన్ పేరు వినగనే మనకు ముందుగా గుర్తొచ్చేది గాల్లో ఎగిరే బుల్లి హెలీక్యాప్టర్ గా కనిపిస్తుంటుంది.. కొందరికి వీడియో గేమ్స్ ఆడుకునే వస్తువని మాత్రమే తెలుసు. కానీ ఇప్పుడు డ్రోన్లతో వ్యాపారం చేయడానికి త్వరలో అనుమతులు రాబోతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే ట్రాన్స్ పోర్టు రంగంలో విప్లవాత్మక మార్పులు రావడం ఖాయంగా కనిపిస్తోంది. విదేశాల్లో డ్రోన్లతో వ్యాపారం పాపులర్ అవుతుండగా మనదేశంలో మాత్రం ఇంకా పురిటి దశలోనే ఉంది. దేశంలో ఇప్పటివరకు డ్రోన్ల గురించి పెద్ద ప్రచారం జరుగడం లేదు. అక్కడక్కడ ఒకటో అరా వీటిని కొందరు వినియోగిస్తున్నా ప్రజలకు వీటి గురించి తెల్సింది మాత్రం కొంతే అని చెప్పాలి. పౌర విమానశాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా ఇటీవల 'డ్రోన్ల పాలసీ' తీసుకొస్తా మని వెల్లడిం చడంతో డ్రోన్ల వినియోగంపై పలు కంపెనీలు ఆసక్తి కన బరుస్తున్నాయి. డ్రోన్ల ద్వారా ఆసుపత్రుల్లో ప్రాణా పాయ స్థితిలో ఉన్న రోగులకు అత్యవసర మందులు – దాతలిచ్చిన అవయవాలను సకాలంలో చేర్చి వారి ప్రాణాలను రక్షించే వీలుంటుంది. అలాగే మారుమూల ప్రాంతాలకు – వాహనాలు వెళ్లలేని ప్రాంతాలకు వెళ్లేందుకు కూడా డ్రోన్లు ఉపయోగపడుతాయి. వీటిని ప్రాధాన్యత గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతుంది.జోమాటో – అమెజాన్ వంటి సంస్థలు కూడా తమ ప్రొడక్ట్ డెలివరీల కోసం వీటిని వినియోగించుకునేందుకు ఆరాటపడుతున్నాయి. అదేవిధంగా ఉబెర్ సంస్థ తమ ఆహార పదార్థాలను చేరవేసేందుకు డ్రోన్లను ఆశ్రయించాలనుకుంటున్నాయి. ఇప్పటికే ఈ సంస్థలు ప్రభుత్వ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నాయి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతి లభించలేదు. ప్రభుత్వం డ్రోన్ల పాలసీ ప్రకటిస్తామని చెప్పడంతో మళ్లీ ఆశలు మొలకెత్తుతున్నాయి.

బాలయ్య ముహూర్తం పెట్టారా?



ఎన్టీఆర్ బయోపిక్ సెకండ్ పార్ట్ 'ఎన్టీఆర్ మహానాయకుడు' విడుదల తేదీపై మొదటి నుంచి ఎంతో అయోమయం నెలకొని ఉంది. మొదట ఈ సినిమాను రిపబ్లిక్ డే వీకెండ్లో విడుదల చేస్తారని వార్తలు వచ్చాయి. కానీ మొదటి భాగానికి రెండో భాగానికి గ్యాప్ చాలా తక్కువ అవుతుందని ఫిబ్రవరి 7 వ తేదీన రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ 'ఎన్టీఆర్ కథానాయకుడు' ఆశించిన ఫలితం సాధించక పోవడంతో రెండు భాగంలో కొన్ని మార్పుచేర్పులు చేయడంతో రిలీజ్ డేట్ మారింది. ఒకవారం ఆలస్యంగా ఫిబ్రవరి 14 న విడుదల చేస్తారని అనుకున్నప్పటికీ టెక్నికల్ ఇష్యూస్.. సెన్సారింగ్ లాంటివి దృష్టిలో పెట్టుకొని ఫిబ్రవరి 21 న రిలీజ్ కు రెడీ అయ్యారని అన్నారు. కానీ లేటెస్ట్ టాక్ ఏంటంటే.. ఈ సినిమా విడుదల మరింతగా ఆలస్యం అవుతుందట. బాలయ్యకు ముహూర్తాల విషయంలో చాలా పట్టింపు ఉన్న సంగతి తెలిసిందే. మంచి ముహూర్తం లేకుండా ఆయన ఎలాంటి పని కూడా ప్రారంభించరు. సినిమా విడుదల విషయంలో కూడా అయన ముహూర్తబలం చూసుకుంటారు. అందుకే ఈ సినిమాను శివరాత్రి పండుగకు మూడు నాలుగు రోజుల ముందుగా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఈ ఏడాది శివరాత్రి మార్చ్ 4 వ తేదీ. ఫిబ్రవరికి 28 రోజులే కాబట్టి నాలుగు రోజుల ముందు అయితే ఫిబ్రవరి 28 వ తేదీ మూడు రోజుల ముందు అయితే మార్చి 1 వ తారీఖు. ఈ రెండు డేట్లలో ఒకటి ఫైనలైజ్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. మరి బాలయ్య మనసులో ఏముందో?

'సైరా'కి కొరటాల రెమ్యునరేషన్ 15 కోట్లు



టాలీవుడ్‌లో 100 శాతం సక్సెస్ రేటు ఉన్న దర్శకుల జాబితాను తిరగేస్తే అందులో కొరటాల శివ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మహేష్ హీరోగా భరత్ అనే నేను చిత్రం తెరకెక్కించి బ్లాక్ బస్టర్ అందుకున్న కొరటాల ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి నటించే 152వ సినిమాకి స్క్రిప్టు రెడీ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రీప్రొడక్షన్ పనులు పూర్తవుతున్నాయి. చిరు సైరా నరసింహారెడ్డి చిత్రం పూర్తి చేసి వెంటనే కొరటాల దర్శకత్వంలో నటించేందుకు రెడీ అవుతున్నారు. చిరంజీవి 152 కోసం పారితోషికంగా కొరటాల ఏం తీసుకుంటున్నాడు? అన్న దానికి సన్నిహితులు ఇచ్చిన సమాచారం ఆసక్తి రేకెత్తిస్తోంది. రూ.2కోట్ల అడ్వాన్స్ ను ఇప్పటికే కొరటాలకు ఇచ్చారట. అలాగే కొన్ని ఏరియాల హక్కుల్ని పారితోషికంగా ముట్టజెబుతామని నిర్మాత రామ్చరణ్ మాటిచ్చారట. వాస్తవానికి ఒక్కో సినిమాకి కొరటాల రూ.10-15 కోట్ల మేర పారితోషికం అందుకుంటున్నాడని బయట ప్రచారం ఉంది. అంటే రూ.2కోట్లు అడ్వాన్స్ రూపంలో తీసుకున్నా మిగతా మొత్తం ఏరియా హక్కుల రూపంలో అతడికి దక్కుతాయి. కోస్తా ఆంధ్రాలో కొన్ని ఏరియాల్ని కొరటాలకు అప్పజెప్పేందుకు డీల్ కుదిర్చారన్న మాటా వినిపిస్తోంది. ఏరియాను బట్టి హీరోలకు డిమాండ్ ఉంటుంది. అక్కడ బిజినెస్ కలెక్షన్స్ స్పీడ్ ఉంటుంది.

తీగలా కొత్త అవతారంతో షాకిస్తోంది!

చక్కనమ్మ చిక్కినా అందమే అని భావించాలేమో హన్సిక మారిన రూపం చూస్తుంటే.. దశాబ్దం పైగానే సౌత్ ఇండస్ట్రీస్ లో కథానాయికగా కెరీర్ ని నడిపించింది ఈ అమ్మడు. దేశముదురు చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది మొదలు తెలుగు తమిళ పరిశ్రమల్లో టాప్ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. అగ్ర కథానాయిక అన్న ఆ పేరు మినహా తన స్థాయి పెద్దదేనన్న ప్రశంసలు దక్కాయి. ఆ క్రమంలోనే ఈ బ్యూటీ కోలీవుడ్ కి వెళ్లిపోవడం అక్కడ శింబుతో నిండా ప్రేమలో మునిగి అటుపై ఆ ప్రేమకు బ్రేకప్ చెప్పేయడం.. ఇదంతా చూస్తుంటే.. ఎపిసోడ్స్ ఎపిసోడ్స్ గా కాలచక్రం గిర్రున తిరిగిపోయిందా అనిపించక మానదు. ప్రస్తుతం తమిళంలోనే నటిస్తూనే టాలీవుడ్ వైపు చూస్తోందిట. అయితే ఇన్నేళ్ల కెరీర్ లో హన్సిక బొద్దుగానే కనిపించింది కానీ స్లిమ్ లుక్ లో మాత్రం దర్శనమివ్వలేదు. ఇటీవల కొంచెం బరువు తగ్గే ప్రయత్నంలో ఉందన్న ప్రచారం సాగింది. అయితే మరీ ఇంతగా సన్నజాజి తీగ రూపంతో షాకిస్తుందన్నది మాత్రం ఎవరూ ఊహించలేదు. స్టన్నింగ్ మేకోవర్ ఇది. బహుశా హన్సిక తన స్కూల్ - కాలేజ్ డేస్ నాటికి తిరిగి టైమ్ మెషీన్లో వెళ్లొచ్చిందా అనిపిస్తోంది. అంత స్లిమ్ గా మారిపోయింది ఈ బ్యూటీ. ఈ లుక్ చూశాక... బంగెన పల్లి మావిడిపండులా ముద్దొచ్చే ఈ అమ్మడు.. ఉన్నట్టుండి ఇలా చిలక్కొట్టిన జాంపండులా మారిపోతే యూత్ రిసీవింగ్ ఎలా ఉంటుందో? అన్న సందహాలు కలుగుతున్నాయి. తమిళ ఫ్యాన్స్ బొద్దుగా ఉంటే గుడి కట్టేస్తారు. అలాంటిది ఇలా సన్నజాజి తీగలా మారిపోతే కష్టమేనేమో! అంటూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక హన్సికకు సంబంధించి ఇతర సంగతుల్ని పరిశీలిస్తే ఈ అమ్మడు సామాజిక సేవలో ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఇప్పటికే 34 మంది అనాథల ఆలనాపాలనా చూస్తోంది. కన్న బిడ్డల కంటే ఎక్కువగా వీళ్లను తీర్చిదిద్దుతోంది. వీళ్లలో పదో తరగతి చదివే పిల్లాడు ఉన్నాడట. కెరీర్ పరంగా చూస్తే తమిళంలో మహా అనే చిత్రంలో నటిస్తోంది. ఇది తన కెరీర్ 50వ



సినిమా. ఇదివరకూ ఈ సినిమా పోస్టర్ లో గంజాయి సేవిస్తూ ఇచ్చిన ఫోజు సోషల్ మీడియాలో జోరుగానే వైరల్ అయింది.

ఘనంగా వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు





విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయన నివాసం వద్ద పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబసభ్యులు, నియోజక వర్గం ప్రజలు నడుమ సంబరాలు చేసుకు న్నారు. జన్మదిన వేడుకలకు మందుగా వంశీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వైకాపా నాయకులు మాట్లాడుతూ కులమతా లకు పార్టీలకు అతీ తంగా వంశీ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్నలను అందుకున్నార న్నారు. ఆయకు శుభాకాక్షలు తెలిపేందుకు వివిద కులసంఘాలకు చెందిన ప్రతినిధులు, తూర్పు నియోజకవర్గంలోని నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఈ వేడకల్లో పాల్గొని ఆయన శుభాకాక్షలు తెలిపారు. పుట్టిన రోజు వేడుకల్లో విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త ఎంవీవీ సత్య న్నారాయణ, దక్షిణ నియోజన వర్గ సమన్వయ కర్త డాక్టర్ వెంకటరమణ మూర్తి, కొయ్య ప్రసాదరెడ్డి, వార్డు అధ్యక్షులు గిరిబాబు, హను మంతురావు, డేవిడ్ రాజు, బొల్లి అప్పారావు, కృష్ణంరాజు, పాటు గ్రేటర్ పరిధిలోని పలువురు సమ న్వయకర్తలు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వైకాపా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

17వ వార్డు నాయకుల ఆధ్వర్యంలో...

తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలులో భాగంగా 17 వార్డు నాయకులు ఆధ్వర్యంలో ఎంవీపీ కాలనీలోని హిడెన్ స్పోర్ట్స్ వికలాంగాల పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. వంశీకృష్ణ చేస్తులమీదుగా భోజనం వడ్డించారు. సేవాస్ఫూర్తితో మంచి కార్యక్రమం చేసిన నాయకులను అభినందిం చారు. కార్యక్రమంలో 17 వార్డు వైసీపీ నాయకులు, స్థానికులు, స్కూల్ నిర్వాహకులు పాల్గొన్నారు.



లాహిరి లాహిరి లాహిరిలో






సింహగిరిపై వేంచేసిన శ్రీ వరహాలక్ష్మీనృసింహ స్వామి వారు సతీసమేతంగా వార్షిక తెప్పోత్సవంలో భాగంగా పవిత్ర పుష్కరిణిలో విహరించారు. హంసాకృతిలో ప్రత్యేక నౌకను వివిధ సుగంధ పుష్పాలతో అలంకరించి స్వామివారిని జలవిహారం కావించారు.

తడబడుతున్న అఖిల్



అక్కినేని అభిమానులకే కాదు సాధారణ ప్రేక్షకులు సైతం అఖిల్ మిస్టర్ మజ్ను ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోవడం ఊహించనిదే. మొదటి రెండు సినిమాలు దేబ్బసాయి కాబట్టి దీని విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునే ఉంటారనుకోవడం సహజం. అయితే జరిగింది వేరు. మిస్టర్ మజ్ను సైతం నష్టాల నుంచి తప్పించుకోలేదని అర్థమైపోయింది. అయితే అఖిల్ ఇంత బ్యాక్ గ్రౌండ్ ఉండి నాగార్జున లాంటి స్ట్రాటజిస్ట్ ప్లానింగ్ లో సైతం ఎందుకు ఫెయిల్ అయ్యాడు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా అనిపించడం కామన్. కాని ఇక్కడ కొంచెం ఫ్లాష్ బ్యాక్ కు వెళ్ళాలి. మహేష్ బాబు తెరంగేట్రం చేసిన సినిమా రాజకుమారుడు. రాఘవేంద్రరావు దర్శకత్వంలో అన్ని మసాలాలు సరితూగేలా వండిన తీరు బాక్స్ ఆఫీస్ దగ్గర సూపర్ సక్సెస్ అందుకుంది. మణిశర్మ సంగీతం కృష్ణతో పవర్ ఫుల్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ప్రకాష్ రాజ్ పాత్ర సెకండ్ హాఫ్ లో పండించిన ఎమోషన్స్ అన్ని సమపాళ్లలో కుదిరి పర్ఫెక్ట్ లాంచింగ్ చేసాయి. మహేష్ ఎంట్రీ ఇచ్చే నాటికి అఖిల్ తరహాలోనే పసితనం చాయలు తనలోనూ ఉన్నాయి. ఒక్కడు ముందు వరకు ఇదే పరిస్థితి. క్రమంగా ప్రిన్స్ తనను తాను మలుచుకున్న తీరు మాస్ ఆడియన్స్ కు దగ్గర చేసింది. అఖిల్ అందం విషయంలో ఏ లోటూ లేనట్టు అనిపిస్తున్నప్పటికీ అన్ని వర్గాలను మెప్పించేలా కథలు ఎంచుకోవడంలోనే పొరపాట్లు చేస్తున్నాడు. ముచ్చటగా మూడు తప్పులు జరిగిపోయాయి. ఇక వాటిని గతం గతః అని వదిలేసి అఖిల్ అన్ని సెక్షన్స్ ని టార్గెట్ చేస్తూ కథలను ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. ఎవరిదాకా ఎందుకు. నాగార్జున డెబ్యు మూవీ విక్రం సైతం రెగ్యులర్ కమర్షియల్ మూవీనే. శివ మినహాయించి కెరీర్ ని టర్న్ చేసిన అల్లరి అల్లుడు వారసుడు లాంటివన్నీ పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్స్. సో అఖిల్ తాను ఏం మిస్ అవుతున్నాడో గుర్తించి ఈ లవర్ బాయ్ పాత్రలు వదిలేసి ఆల్ రౌండర్ రోల్స్ వైపు లుక్ వేస్తే మంచి రిజల్ట్స్ రాబట్టుకోవచ్చు.

కథ వండుతున్నాడా ?



సూపర్‌స్టార్ మహేష్‌బాబు-సుకుమార్ కాంబోలో గతంతో వచ్చిన వన్- నేనొక్కడినే చిత్రం ఆశించినంత ఫలితాన్నివ్వలేకపోయినా ఒకమంచి ప్రయత్నంగా నిలిచిపోయింది. ఆ తర్వాత అనేక సందర్భాల్లో వీరి కాంబోలో మూవీ వస్తుందనే వార్తలు వచ్చాయి. మహేష్ 'మహర్షి' సినిమా తర్వాత సుకుమార్ దర్శకత్వంలో పనిచేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమా కథపై సుకుమార్ చాలా నెలలుగా కసరత్తు చేస్తూ ఉన్నాడు కానీ కథ మాత్రం ఒక కొలిక్కి రావడం లేదట. మొదట్లో తెలంగాణా సాయుధ పోరాటం నేపథ్యంలో ఒక పీరియడ్ కథ చెప్తే మహేష్ వద్దన్నాడని వార్తలు వచ్చాయి. రీసెంట్ గా సుకుమార్ ఎర్ర చందనం స్మగ్లింగ్ మాఫియా నేపథ్యంలో ఒక స్టోరీ లైన్ చెప్తే మహేష్ ఇంట్రెస్ట్ చూపించాడట. కానీ ఈ కథకు సంబంధించి ఫుల్ నేరేషన్ ఇప్పటివరకూ ఇవ్వలేదని సమాచారం. రెండు మూడు మూడు రోజుల క్రితం ఈ కథకు సంబంధించి కొంత పార్ట్ నేరేషన్ ఇచ్చాడట సుక్కు. గత అనుభవాల నేపథ్యంలో ఫుల్ స్క్రిప్ట్ నచ్చితేనేగానీ సినిమాను పట్టాలెక్కించేందుకు మహేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా లేదని అంటున్నారు. సాధారణంగానే సుకుమార్ కు కథ తయారు చేయడం లేటు. అలాంటిది ఈసారి మరింతగా డిలే అవుతోందట. తన అసిస్టెంట్లు అందరూ డైరెక్టర్లుగా మారుతుండడంతో కథను వండడం సుక్కుకు కష్టమవుతోందని ఆలస్యానికి ఇదే అసలు కారణమని అంటు న్నారు. 'రంగస్థలం' సినిమా కథ కూడా అసిస్టెంట్ బుచ్చిబాబుదని.. సుకుమార్‌ది కాదని ఇప్పుడు మహేష్ బాబుకు కథ తయారు చేసే విషయంలో మరింత ఆలస్యం తప్పదని అంటున్నారు. ఈలెక్కన సుకుమార్ - మహేష్ సినిమా త్వరగా సెట్స్ పైకి వెళ్ళడం.. త్వరగా రిలీజ్ కావడం అనేది దాదాపు అసాధ్యమే అని అంటున్నారు.

ఓహో బస్తీ దొరసాని !



ఓహో బస్తీ దొరసాని బాగా ముస్తాబయ్యిందీ అందచందాల వన్నెలాడి ఎంతో బాగుంది... ఓహో బస్తీ దొరసాని బాగా ముస్తాబయ్యిందీ అందచందాల వన్నెలాడి ఎంతో బాగుంది... అభిమానం (1959) అనే చిత్రంలోనిది ఈ పాట. ఘంటసాల సంగీతం అందించారు. సముద్రాల (జూనియర్) లిరిక్ రాయగా.. ఘంటసాల జిక్కి పాడారు. అక్కినేని, సావిత్రి, కృష్ణకుమారి వంటి దిగ్గజాలు నటించారు. ఆ తర్వాత ఇదే పాటను పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తీన్‌మార్ చిత్రం కోసం రీమిక్స్ చేసిన సంగతి తెలిసిందే. మొత్తానికి ఈ పాట సందర్భాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకోవాల్సొచ్చింది. ఇదిగో ముంబై నుంచి దిగింది దొరసాని. ఏకంగా టాలీవుడ్ నే షేక్ చేసేస్తోంది. వస్తూనే యువహీరోల సరసన నటించేసి అటుపై బన్ని సరసన డీజే లో నటించింది. ఈ చిత్రంలో 3 నిమిషాల బికినీ షో తో స్విమ్మింగ్ పూల్ నుంచి బయటకు వస్తూ కుర్రకారు గుండెల్ని షేక్ చేసింది. ప్రస్తుతం మహేష్ సరసన మహర్షి చిత్రంలో నటిస్తోంది. అలాగే ప్రభాస్ సరసన జాన్ అనే ప్రేమకథా చిత్రంలోనూ ఆడిపాడుతోంది. వీటితో పాటు అటు బాలీవుడ్ లోనూ పలు భారీ చిత్రాలకు కమిటవుతోంది. ఇంత బిజీలోనూ రెగ్యులర్ గా ఈ అమ్మడు ఫోటోషూట్లతో సామాజిక మాధ్యమాల్లో విరుచుకు పడుతోంది. ప్రస్తుతం ముంబైలో లాక్మే ఫ్యాషన్ వీక్ 2019 ఈవెంట్‌లో అదిరిపోయే క్యాట్ వాక్ చేసింది. ఈ క్షణం హైదరాబాద్‌లో షూటింగ్‌లో ఉంటే మరుక్షణం విదేశీ లొకేషన్‌లో ప్రత్యక్షమవుతోంది. ఆ తర్వాత ముంబైలో ఎలా వాలిపోతోందో కానీ ఈ అమ్మడి టైమింగే వేరు అంటూ పొగిడేస్తున్నారు యూత్. ఆ మాత్రం టైమింగ్ తెలియకుండా ఎలా ఉంటుందిలే!!

హాట్ హాట్‌గా సోఫీ



మోడల్ .. టీవీ నటి.. యాంకర్.. మల్టీ ట్యాలెంటెడ్ గాళ్ నియా శర్మ గురించి ఇప్పుడే పరిచయం అవసరం లేదు. తెనాలి రామ షోతో యూట్యూబ్ క్వీన్‌గా పాపులరై ఏక్ హజారోన్ మే మెరిట్ బెహనా హై టీవీ షోతో జోరుగా వైరల్ అయిపోయింది. 2018 ఆసియాన్ సెక్సీయెస్ట్ గాళ్ గా ఎంపికైన తర్వాత వరల్డ్ వైడ్ పాపులారిటీ తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ భామ వరుస ఫోటోషూట్లు షేర్ చేస్తూ సామాజిక మాధ్యమాల్లో వేడి పెంచుతోంది. సునామీ ముందు సైలెన్సులా విరుచుకుపడుతోందంటే అతిశయోక్తి కాదు. గత రెండు వారాలుగా ఈ అమ్మడి ఇన్ స్టాగ్రామ్ వేడెక్కించే ఫోటోలతో మతి చెడగొడుతోంది. బికినీ ట్రీట్.. టూపీస్ ట్రీట్.. బీచ్ శాండ్విచ్ ట్రీట్ అంటూ చెలరేగిపోతోంది. తాజాగా మరో హాట్ ఫోటోని నియా శర్మ తన అభిమానుల కోసం షేర్ చేసింది. ఈ ఫోటోలో ఈ అమ్మడు ఓ ఖరీదైన ఇన్ వేర్ బ్రాండ్ ని ప్రమోట్ చేస్తోందని అర్థమవుతోంది. ఇటీవల కెల్విన్ క్లెయిన్ ట్రెండ్ పాపులరైన తర్వాత భామలంతా ఇలా బ్రాం బోయ్ అని భయపడేలా చేస్తున్నారు. ఈ సిరీస్ లో నియాశర్మ నుంచి వచ్చిన హాట్ ఫోటో ఇది. టీవీ నుంచి పెద్ద తెర పయనం కోసమేనా ఇదంతా? అంటూ నియాని చూసిన కుర్రకారు తెగ ఇదేపోతున్నారు. ఆ కోవలో పరిశీలిస్తే.. ఊర్వశిరౌతేలా - గోల్డ్ ఫేం మౌనిరాయ్ సౌత్ ఇండస్ట్రీస్ లోకి దూసుకు రావడంపై చర్చ సాగుతోంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909